


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 14-08-2026 | సంపుటి - 31 | సంచిక - 82 | రూ : 4 | పేజీలు: 8


ఆడబిడ్డలకు.... యువతకు మంచి చేయాలన్న సంకల్పం మాకుంది

## ఏడాదిలోపు

# లక్ష ఇళ్లు కట్టి చూపిస్తాం

- కర్ణాటక రాష్ట్రంలో చేతబడి చేస్తే... ప్రజా ప్రభుత్వం కూలిపోదు
- అర్హుల స్థలాలు నిషేధిత జాబితాలోంచి తొలగిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ :''తెలంగాణలోని ఆడబిడ్డల ఆశీర్వాదాలతో ముఖ్యమంత్రినయ్యా... వారి రుణం తీర్చుకునేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఆడబిడ్డలకు, యువతకు మంచి చేయాలన్న సంకల్పం మాకుంది. క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించాం. ఏడాదిలోపు కట్టించి చూపిస్తాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ గురువారం కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ''పేదవారు ఆత్మగౌరవంతో సొంతింట్లో నివసించాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం పేదల కోసం నగరానికి 40, 50 కిలోమీటర్ల దూరాన డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి చేతులు దులుపుకొంది. అక్కడ ఎంతమంది చేరారో తెలియదు. అందుకే ఇళ్లులేని పేదలు ఎక్కడుంటే అక్కడ ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం.

తరువాయి 2లో






# స్మార్ట్ రేషన్ కార్డుకు 9 రకాల రక్షణ

- హోలోగ్రామ్ నుంచి ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్ వరకు
- నకిలీలను అడ్డుకునేలా టెక్నాలజీ వినియోగం

2లో




# ఆధార్ యూజర్లకు గుడ్ న్యూస్

## యాప్‌తోనే ఈమెయిల్ అడ్రస్ మార్పు!

- ఇక కేంద్రాలకు వెళ్లకుండానే ఆధార్ కార్డులో ఈమెయిల్ మార్పు
- స్మార్ట్‌ఫోన్‌లోని ఆధార్ యాప్ ద్వారానే సులభంగా అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు
- శ్రమ, సమయం ఆదా చేసేలా యూఐడీఏఐ కొత్త డిజిటల్ సేవ
- ఆధార్ వివరాలను అధికారిక యాప్‌లోనే అప్‌డేట్ చేసుకోవాలని సూచన

ఢిల్లీ, ఆగస్టు 13 : ఆధార్ కార్డు వినియోగదారులకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) శుభవార్త చెప్పింది. ఆధార్‌లో తమ ఈమెయిల్ చిరునామాను మార్చుకోవడానికి ఇకపై ఆధార్ సేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి క్యూలలో వేచి చూడాల్సిన అవసరం లేదు. వినియోగదారుల సౌకర్యార్థం, తరువాయి 2లో

# స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్

## బ్రాండ్ పేరుతో నడవనున్న తొలి భారతీయ రైలు




- బ్రాండ్ పేరుతో నడవనున్న తొలి ప్రైవేట్ రైలు తేజస్ ఎక్స్‌ప్రెస్
- లక్నో-ఢిల్లీ తేజస్ ఎక్స్‌ప్రెస్‌కు 'స్ప్రైట్' బ్రాండింగ్
- ఆరు నెలల పాటు స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్‌గా రైలు సేవలు
- టికెట్ ధరలు పెంచకుండా

**అదనపు ఆదాయం కోసమే ఈ ఒప్పందం**

ఢిల్లీ : భారతీయ రైల్వే చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం ఆరంభమైంది. దేశంలోనే తొలిసారిగా ఒక ప్యాసింజర్ రైలుకు ప్రైవేట్ బ్రాండ్ పేరును ఖరారు చేశారు. లక్నో ఢిల్లీలక్నో మార్గంలో నడిచే తేజస్ ఎక్స్‌ప్రెస్, ప్రముఖ శీతల పానీయాల బ్రాండ్ 'స్ప్రైట్'తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఇకపై 'స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్'గా ప్రయాణికులకు సేవలు అందించనుంది.

తరువాయి 2లో



## ఎర్రకోట కుట్రకోణం

# బయటపెట్టిన ఐక్యరాజ్యసమితి!

- రెడ్‌ఫోర్ట్ పేలుడికి ఏక్యూఐఎస్ కారణమని యూఎన్‌ఎస్సీ నివేదిక
- 2025 నవంబర్ 10న జరిగిన పేలుడులో 11 మంది మృతి
- దాడిని తొలుత జైష్-ఎ-మొహమ్మద్ పని అని అనుమానాలు
- పేలుడికి ఉపయోగించిన కారును ఉమర్-ఎ-నబీ నడిపినట్లు గుర్తింపు
- దక్షిణాసియాలో అల్‌ఖైదా కార్యకలాపాలను విస్తరిస్తోన్న ఏక్యూఐఎస్

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో 2025 నవంబర్‌లో జరిగిన పేలుడికి అల్‌ఖైదా అనుబంధ సంస్థ 'అల్‌ఖైదా తరువాయి 2లో

# చిక్కుల్లో బిల్ గేట్స్ కుమార్తె ఫోబీ గేట్స్..

## 20 ఏళ్ల జైలు శిక్ష పడే నేరం!

- కుకీ స్టఫింగ్' అనే మోసపూరిత విధానంతో ఆదాయం పొందినట్లు వెల్లడి
- ఈ నేరం రుజువైతే అమెరికాలో 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం
- నైక్, గ్యాప్ వంటి బ్రాండ్ల అమ్మకాలను ప్రభావితం చేసినట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదిక
- ఇది కేవలం సాంకేతిక లోపమేనని, సరిదిద్దామని చెబుతున్న కంపెనీ



2లో

## అంగారకుడిపై

# రత్నాల జాడ..

## రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం

# 600 మంది విద్యార్థులపై కేసులు!

జేపీఎస్సీ, జేఎస్ఎస్‌సీ పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ విద్యార్థుల ఆందోళన

- పాత అసెంబ్లీ నుంచి కొత్త అసెంబ్లీ వైపు ర్యాలీ
- పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణ



2లో

## భూకంపంతో కంపించిన లడఖ్..

# రిక్టర్ స్కేలుపై 5.5గా నమోదు

- లడఖ్ లోని లేహ్‌లో భూకంపం
- ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో ప్రకంపనలు
- భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని వెల్లడి



లడఖ్ లోని లేహ్ ప్రాంతంలో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.5గా నమోదైనట్లు జాతీయ భూకంప విజ్ఞాన కేంద్రం (నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ) వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని అధికారులు ధ్రువీకరించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఈరోజు ఉదయం సుమారు 6 గంటల సమయంలో లేహ్‌లో భూమి కంపించింది.

# ఏడాదిలోపు లక్ష ఇళ్లు కట్టి చూపిస్తాం

హైదరాబాద్; కేపీహెచ్‌బీ కాలనీ, న్యూస్‌టుడే: ''తెలంగాణలోని ఆడబిడ్డల ఆశీర్వాదాలతో ముఖ్యమంత్రినయ్యా... వారి రుణం తీర్చుకునేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఆడబిడ్డలకు, యువతకు మంచి చేయాలన్న సంకల్పం మాకుంది. క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించాం. ఏడాదిలోపు కట్టించి చూపిస్తాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ గురువారం కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ''పేదవారు ఆత్మగౌరవంతో సొంతింట్లో నివసించాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం పేదల కోసం నగరానికి 40, 50 కిలోమీటర్ల దూరాన డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి చేతులు దులుపుకొంది. అక్కడ ఎంతమంది చేరారో తెలియదు. అందుకే ఇళ్లులేని పేదలు ఎక్కడుంటే అక్కడ ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం.

*** రూ.వందల కోట్ల విలువ చేసే భూముల్లో ఇందిరమ్మ ఇళ్లు**

ఎకరా రూ.వందల కోట్లు విలువచేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్లిస్తున్నాం. కూకట్‌పల్లిలో పాన్‌డబ్బా కట్టుకోవాలంటేనే రూ.20 లక్షలవుతుంది. ఇలాంటి చోట్ల 11 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్లు నిర్మిస్తున్నాం. భూమి కోసం ఒక్క రూపాయి కూడా మీ నుంచి తీసుకోవడం లేదు. పైగా రూ.5 లక్షలు ఉచితంగా ఇస్తున్నాం. మీరు 6 లక్షలు ఇవ్వాలి. ఇదికూడా ఎందుకు అడుగుతున్నామంటే డబ్బులిస్తే... ఇళ్లు కడుతున్నప్పుడు మీరు వస్తూపోతూ ఉంటారని. పేదలుండే ప్రాంతాలన్నింటిలోనూ ఇందిరమ్మ ఇళ్ల టవర్లను కడతాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ ఏర్పాటయింది. రాజీవ్ స్వగృహ ద్వారా పేదలు, అల్పాదాయ వర్గాలకు ఇళ్లొచ్చాయి. గతంలో ఇందిరమ్మ ఇళ్లను డబ్బా ఇళ్లు అన్నారు. వారు కట్టించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎలా ఉన్నాయ్? అహ నా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాసరావు కోడిని తాడుకు కట్టి చికెన్ తింటున్నట్టు ఊహించుకున్న చందంగా ఉన్నాయి.

*** అఘోరా పూజలు.. చేతబడులు తిరగబడితే ఏం జరుగుతుందో తెలుసా?**

మంచి పనులు చేస్తున్న మా ప్రభుత్వం కూలిపోవాలని ఒక భారాస నేత కర్ణాటక రాష్ట్రంలో అఘోరా పూజలు, చేతబడులు చేయిస్తున్నారు. ఎవరు చేతబడులు చేసినా... రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న



ప్రజా ప్రభుత్వం కూలిపోదని గుర్తుంచుకోండి. చేతబడులు తిరగబడితే ఏం జరుగుతుందో తెలుసా? మళ్లీ ఫాంహౌస్‌లో పడాల్సిందే. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి కడుపునిండా విషం పెట్టుకుని ప్రవర్తిస్తున్నారు. అబద్ధాల సంఘాలు ప్రారంభించి విద్వేషాన్ని చిమ్ముతున్నారు. వారు పదేళ్లు అధికారంలో ఉన్నారు. వారి ఆస్తులు గుంజుకున్నానా? రూ.8.11 లక్షల కోట్లు అప్పుచేస్తే... నెలకు రూ.7వేల కోట్లు మిత్తి కడుతున్నాం. ఎల్‌నినో కారణంగా వర్షాలు రాకూడదని, పంటలు పండకూడదని వారు విషపు ఆలోచనలు చేశారు. మా అదృష్టం బాగుంది. వర్షాలతో ఎల్లంపల్లి నిండింది.

*** మేడ్చల్ లోక్‌సభ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి**

కొడంగల్ ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. ఎంపీ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం అండగా నిలబడింది. అందుకే మేడ్చల్ లోక్‌సభ నియోజకవర్గంలోని కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించనున్నాం. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబు కూకట్‌పల్లిని ప్రత్యేకంగా చూడాలి. రోడ్లు, ఫ్లై ఓవర్లు, చెరువుల అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు వంటివాటిని వేగంగా అందుబాటులోకి తీసుకురావాలి'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

*** వచ్చే బోనాలు కొత్త ఇళ్లల్లో చేసుకుందాం: మంత్రి పొంగులేటి**

వచ్చే బోనాల పండగ కొత్త ఇళ్లలో చేసుకుందామని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ''పేదలకు నగరంలోనే ఇళ్లు ఉండాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కు శ్రీకారం చుట్టాం. జూబ్లీహిల్స్, ఫలక్‌నుమా ప్యాలెస్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ధనికులుండే చోట బహుళ అంతస్తుల భవనాల సమీపంలోనే వాటిని నిర్మిస్తున్నాం'' అని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కట్టిన ఇళ్ల కంటే మేం మూడింతలు ఎక్కువగానే నిర్మిస్తామని, లేదంటే ఎన్నికల్లో పోటీచేయబోనని పునరుద్ఘాటించారు.

*** ఎల్‌ఐజీ.. ఎంఐజీల ఘనత మాదే: మంత్రి శ్రీధర్‌బాబు**

అల్పాదాయవర్గాలు, మధ్యతరగతి వారికి గతంలో, ఇప్పుడు ఎల్‌ఐజీ, ఎంఐజీ ఇళ్లు ఇచ్చిన ఘనత తమదేనని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జంటనగరాల్లో భూములు ఖరీదైన నేపథ్యంలో ప్రభుత్వ భూములను గుర్తించి.. ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధుల్లో నివసిస్తున్న పేదవారికి ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు.

*** '22ఎ' జాబితా నుంచి తొలగించాలి: మాధవరం కృష్ణారావు**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రజా అవసరాలకు వినియోగించుకుంటున్న భూములను 22ఎ జాబితాలో చేర్చారని, వాటిని అందులోంచి తొలగించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. వసంత్‌నగర్ డివిజన్‌లోని కాలనీల్లో 50 ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, ఇప్పుడు నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాల్లో చాలా వరకు హౌసింగ్ బోర్డు సూచికలు ఏర్పాటు చేసిందని, వాటిని తొలగించాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, నవీన్‌యాదవ్, కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బండి రమేశ్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.గౌతం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్పైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్: బ్రాండ్ పేరుతో నడవనున్న తొలి భారతీయ రైలు

(మొదటిపేజీ తరువాయి)

ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ), స్ప్రైట్ బ్రాండ్‌కు ఆరు నెలల కాలపరిమితితో ఈ రైలు బ్రాండింగ్, ప్రకటనల హక్కులను కేటాయించింది. రైల్వే వర్గాల సమాచారం ప్రకారం, ఆగస్టు 19 నుంచి నవంబర్ 11 వరకు ఇరువైపులా ప్రయాణించే 82501, 82502 నంబర్ల రైళ్లను స్టేషన్లలో 'స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్'గా ప్రకటించనున్నారు. ప్రయాణికులపై టికెట్ ధరల భారం మోపకుండా, వాణిజ్య ప్రకటనల ద్వారా అదనపు ఆదాయాన్ని ఆర్జించే దిశగా రైల్వే శాఖ ఈ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఈ రైలును ఐఆర్‌సీటీసీ ప్రైవేట్‌గా నిర్వహిస్తున్నప్పటికీ, ట్రాక్‌లు, స్టేషన్ల వంటి మౌలిక సదుపాయాలను వినియోగించుకున్నందుకు గాను భారత రైల్వేకు నిర్ణీత రుసుము చెల్లిస్తుందని ఒక సీనియర్ అధికారి తెలిపారు. అత్యాధునిక వసతులు, మెరుగైన ఆన్‌బోర్డ్ సేవలు, వినోద సాధనాలు కలిగిన ప్రీమియం రైలు కావడంతో, ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం తేజస్ ఎక్స్‌ప్రెస్‌ను ఎంపిక చేశారు.

## చిక్కుల్లో బిల్ గేట్స్ కుమార్తె ఫోబీ గేట్స్.. 20 ఏళ్ల జైలు శిక్ష పడే నేరం!

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ కుమార్తె ఫోబీ గేట్స్‌కు చెందిన షాపింగ్ స్టార్టప్ 'ఫియా' (Phia) తీవ్రమైన ఆరోపణలతో వివాదంలో చిక్కుకుంది. 'కుకీ స్టఫింగ్' అనే మోసపూరిత టెక్నిక్‌ను ఉపయోగించి అక్రమంగా ఆదాయం పొందిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికాలో ఈ తరహా చర్యలను తీవ్రమైన 'ఫెడరల్ వైర్ ఫ్రాడ్'గా పరిగణిస్తారు. ఒకవేళ నేరం రుజువైతే గరిష్ఠంగా 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. అయితే, ఇప్పటివరకు ఈ కేసులో ఎలాంటి అధికారిక అభియోగాలు నమోదు కాలేదు.

**అసలేమిటీ 'కూకీ స్టఫింగ్'?**

వినియోగదారులు ఒక వెబ్‌సైట్‌ను సందర్శించినప్పుడు, వారు ఆ సంస్థ అందించే కూపన్లు లేదా ఇతర సేవలను వాడకపోయినా సరే, వారి బ్రౌజర్‌లో బలవంతంగా ట్రాకింగ్ కుకీలను చొప్పించడాన్ని 'కుకీ స్టఫింగ్' అంటారు. దీనివల్ల ఆ తర్వాత యూజర్ ఏదైనా కొనుగోలు చేస్తే, ఆ అమ్మకానికి తామే కారణమని చెప్పి ఆన్‌లైన్ రిటైలర్ల నుంచి ఈ సంస్థ అక్రమంగా కమీషన్లు పొందుతుంది. బ్లూమ్‌బెర్గ్ ప్రచురించిన ఒక కథనం ప్రకారం.. ఫియా స్టార్టప్‌లో ఈ వ్యవహారం జరుగుతున్నట్లు సహ వ్యవస్థాపకులైన ఫోబీ గేట్స్, సోఫియా కియానీలకు కనీసం ఏడు నెలల ముందు నుంచే తెలుసని అంతర్గత సమాచారం సూచిస్తోంది. నైక్, గ్యాప్, నార్డ్‌స్ట్రామ్ వంటి ప్రముఖ రిటైలర్ల అమ్మకాలను ఈ విధానం ప్రభావితం చేసిందని, కంపెనీ చూపిన మొత్తం ఆదాయంలో అధిక భాగం దీని ద్వారానే వచ్చిందని ఆ నివేదిక పేర్కొంది. ఈ ఆరోపణలు బయటకు రావడంతో జులై 7న ఈ ఫీచర్‌ను నిలిపివేసినట్లు ఫియా సంస్థ ప్రకటించింది. ఈ ఫీచర్‌ను తొలగించిన తర్వాత కంపెనీ రోజువారీ సగటు ఆదాయం ఒక్కసారిగా భారీగా పడిపోయినట్లు సమాచారం. జరిగిన పొరపాటుపై తాము సమీక్ష జరుపుతున్నామని, ప్రభావితమైన బ్రాండ్ భాగస్వాములకు డబ్బును వాపసు ఇస్తామని కంపెనీ తెలిపింది. మొదట్లో దీనిని ఒక సాంకేతిక లోపంగా అభివర్ణించిన ఫియా.. ఇప్పుడు పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా

## రాంచీలో అసెంబ్లీ ముట్టడి యత్నం..

(మొదటిపేజీ తరువాయి)

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (JPSC), ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (JSSC) నిర్వహించిన పోటీ పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగాయంటూ ఆరోపిస్తూ రాంచీలో చేపట్టిన విద్యార్థుల ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. నిరుద్యోగ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో... పోలీసులు ఏకంగా 600 మంది ఆందోళనకారులపై కేసులు నమోదు చేశారు.

**ఉద్రిక్తతకు దారితీసిన ఘటనలు:**

జేపీఎస్సీ, జేఎస్ఎస్‌సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, వివాదాస్పద పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు రాంచీలోని పాత అసెంబ్లీ భవనం నుంచి కొత్త అసెంబ్లీ భవనం వైపు మార్చ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు యత్నించడంతో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను అడ్డుకోవడానికి పోలీసులు లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు, పదే పదే టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ ఘర్షణలో పలువురు విద్యార్థులతో పాటు భద్రతా సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. ఈ క్రమంలో, అసెంబ్లీ వద్ద జరిగిన హింస, విధ్వంసం, శాంతిభద్రతల విఘాతంపై పోలీసులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ముందస్తు అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడం, పోలీసులపై రాళ్లు రువ్వడం వంటి తీవ్ర ఆరోపణలతో 100 మంది

## స్మార్ట్ రేషన్ కార్డుకు 9 రకాల రక్షణ

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుంచి పంపిణీ చేయనున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులకు నకిలీలను రూపొందించకుండా నివారించేలా తొమ్మిది రకాల ఆధునిక భద్రతా ఫీచర్లతో తయారు చేశారు. బ్యాంకు నోట్లు, పాస్‌పోర్టులు వంటి అత్యంత భద్రత కలిగిన పత్రాల్లో ఉపయోగించే టెక్నాలజీని వినియోగించారు. దీన్ని ఆహారభద్రత కార్డు (రేషన్‌కార్డు)గా పేర్కొన్నారు. పైన ఎడమవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కుడివైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రాలను ముద్రించారు. రేషన్‌కార్డు నంబరు, కుటుంబ యజమాని పేరు, చౌకధరల దుకాణం సంఖ్యతో పాటు గ్రామం, మండలం, జిల్లా.. రేషన్‌కార్డుదారు ఇంటి చిరునామా వివరాలున్నాయి. కుటుంబ యజమానిగా మహిళల పేర్లనే ముద్రించారు. సాంకేతికమైన పలు భద్రతా ఫీచర్లు జోడించడంతో.. ఈ కార్డును స్కాన్ చేయగానే లబ్ధిదారుల వివరాలు నిర్ధారణ అవుతాయి.

### ఆధార్ యూజర్లకు గుడ్ న్యూస్..

## ఇక యాప్‌తోనే ఈమెయిల్ అడ్రస్ మార్పు!

ఆధార్ కార్డు వినియోగదారులకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) శుభవార్త చెప్పింది. ఆధార్‌లో తమ ఈమెయిల్ చిరునామాను మార్చుకోవడానికి ఇకపై ఆధార్ సేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి క్యూలలో వేచి చూడాల్సిన అవసరం లేదు. వినియోగదారుల సౌకర్యార్థం, ఈ ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ తమ స్మార్ట్‌ఫోన్‌లోని అధికారిక ఆధార్ యాప్ ద్వారానే ఈమెయిల్ అడ్రస్‌ను అప్‌డేట్ చేసుకునే కొత్త వెసులుబాటును అందుబాటులోకి తెచ్చింది. గతంలో ఆధార్ కార్డులోని జనాభా సంబంధిత వివరాలు (డెమోగ్రాఫిక్ డేటా) మార్చుకోవాలంటే తప్పనిసరిగా ఆధార్ కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ఇది సమయంతో కూడుకున్న పని కావడంతో ఉద్యోగులు, సుదూర ప్రాంతాల్లో నివసించే వారికి ఇబ్బందికరంగా ఉండేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు, డిజిటల్ సేవలను ప్రోత్సహించడంలో భాగంగా యూఐడీఏఐ ఈ కొత్త యాప్ ఆధారిత సేవను ప్రవేశపెట్టింది. దీనివల్ల వినియోగదారులు ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా తమ వివరాలను మార్చుకునేందుకు వీలు కలుగుతుంది.

*** ఈమెయిల్ అడ్రస్ ఎలా అప్‌డేట్ చేసుకోవాలి?**

వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లో ఆధార్ యాప్‌ను ఓపెన్ చేసి, "ఆధార్ వివరాల అప్‌డేట్" ఆప్షన్‌ను ఎంచుకోవాలి. యాప్‌లో కనిపించే సూచనలను అనుసరిస్తూ, కొత్త ఈమెయిల్ చిరునామాను జాగ్రత్తగా నమోదు చేయాలి. అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత, అప్‌డేట్ కోసం అభ్యర్థనను డిజిటల్‌గా సమర్పించవచ్చు. ఆధార్‌తో అనుసంధానమైన ప్రభుత్వ, ప్రైవేట్ సేవలకు సంబంధించిన ముఖ్యమైన నోటిఫికేషన్లు, డిజిటల్ సమాచారం పొందాలంటే కాంటాక్ట్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఈ మార్పుల కోసం ఎల్లప్పుడూ అధికారిక ఆధార్ యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించాలని, అనధికారిక వెబ్‌సైట్లు లేదా వ్యక్తులతో ఆధార్ వివరాలను పంచుకోవద్దని యూఐడీఏఐ స్పష్టం చేసింది.

### ఎర్రకోట కుట్రకోణం

## బయటపెట్టిన ఐక్యరాజ్యసమితి!

(మొదటిపేజీ తరువాయి)

ఇన్ ద ఇండియన్ సబ్‌కాంటినెంట్' (ఏక్యూఐఎస్) కారణమని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) అధికారికంగా పేర్కొంది. ఆగస్టు 10న విడుదలైన యూఎన్ఎస్సీ విశ్లేషణాత్మక సహాయ, ఆంక్షల పర్యవేక్షణ బృందం తన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2025 నవంబర్ 10న రాత్రి 7 గంటల సమయంలో ఎర్రకోట సమీపంలో కదులుతున్న హ్యుందాయ్ ఐ20 కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. కారును ఉమర్‌ఎనబీ నడిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. అతడే ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడిని తొలుత పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న జైష్‌ఎమొహమ్మద్ (జేఈఎం) అని అయి ఉంటుందని అనుమానించారు. ఓ సభ్య దేశం కూడా వరుస దాడులతో పాటు రెడ్‌ఫోర్ట్ పేలుడికి జేఈఎం కారణమని పేర్కొన్నట్లు యూఎన్ఎస్సీ నివేదిక తెలిపింది. తాజాగా ఏక్యూఐఎస్‌కు అధికారికంగా ఆపాదించడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది. 2014లో ఏర్పాటైన ఏక్యూఐఎస్.. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో అల్‌ఖైదా కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పడిన ప్రాంతీయ అనుబంధ సంస్థ. పెద్ద ముఠాల కంటే చిన్న చిన్న చెదురుమదురు సెల్‌లుగా పనిచేస్తూ లాజిస్టిక్స్, ఆర్థిక నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేసుకుంటోందని యూఎన్ఎస్సీ నివేదిక పేర్కొంది. అల్‌ఖైదా, ఐఎస్ఐఎస్ అనుబంధ సంస్థల సామర్థ్యాలపై కూడా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. రసాయన, జీవ ఆయుధాలపై ఆసక్తి ఉన్నప్పటికీ వాటిని తయారు చేయడంలో సాంకేతిక సవాళ్లు ఇప్పటికీ ఉన్నాయని తెలిపింది.

## అంగారకుడిపై రత్నాల జాడ.. రాయిపై లేజర్ వేయగా బయటపడ్డ రహస్యం

అంగారకుడిపై సాధారణంగా కనిపించిన ఓ రాయిని పరిశీలించేందుకు నాసా రోవర్ లేజర్ ప్రయోగించింది. ఆ రాయిలో భూమిపై రత్నాలతో సంబంధం ఉన్న ఖనిజాల ఆనవాళ్లు బయటపడ్డాయి. నాసాకు చెందిన 'పర్సీవరెన్స్' రోవర్ జెజెరో క్రేటర్‌లో సేకరించిన సమాచారాన్ని విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఈ అనూహ్య విషయాన్ని గుర్తించారు. రోవర్‌లోని సూపర్‌క్యామ్ పరికరంతో రాయిపై లేజర్ ప్రయోగించి దాని రసాయన కూర్పును పరిశీలించారు. ఇందులో క్రోమియం కలిగిన కొరండం ఖనిజం ఉన్నట్లు తేలింది. భూమిపై కొరండం ఖనిజానికి చెందిన కొన్ని రూపాలు రూబీ, సఫైర్ వంటి విలువైన



రత్నాలుగా కనిపిస్తాయి. అయితే అంగారకుడిపై ఇలాంటి ఖనిజాలు ఈ ప్రాంతంలో ఉండొచ్చని శాస్త్రవేత్తలు ముందుగా ఊహించలేదు. ఈ ఖనిజాలు కోట్లాది ఏళ్ల క్రితం ఏర్పడి ఉండొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. భూగర్భంలో వేడి నీరు రాళ్లలోని పగుళ్ల నుంచి ప్రవహించినప్పుడు ఇలాంటి ఖనిజాలు ఏర్పడే అవకాశం ఉంది. అంగారకుడిపై కూడా ఒకప్పుడు నీరు చురుగ్గా కదిలిందన్న వాదనకు ఈ పరిశీలన మరింత బలం చేకూర్చుతోంది. ఈ ఆవిష్కరణతో అంగారకుడి భౌగోళిక చరిత్రపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రహంపై గతంలో అగ్నిపర్వత కార్యకలాపాలు ఎలా సాగాయి? భూగర్భంలో నీరు ఎలా ప్రవహించింది? అక్కడి పరిస్థితులు ఎప్పుడైనా సూక్ష్మజీవుల జీవనానికి అనుకూలంగా ఉన్నాయా? అన్న విషయాలపై పరిశోధనకు ఈ ఖనిజాలు ఉపయోగపడొచ్చు. పర్సీవరెన్స్ రోవర్ మరిన్ని నమూనాలను సేకరిస్తోంది. భవిష్యత్తులో వాటిని భూమికి తీసుకొచ్చి లోతుగా పరిశీలించే అవకాశం ఉంది. అప్పుడు అంగారకుడి సుదీర్ఘ భౌగోళిక చరిత్రపై మరిన్ని ఆధారాలు లభించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం

*** బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వికసిత భారత్ లక్ష్యంగా గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ అంజి రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణీత ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, ప్రాంతాలు,



మతాలు, కులాలకు అతీతంగా ప్రజల్లో దేశభక్తిని పెంపొందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుతూ జాతీయ జెండాల ప్రదర్శనతో జిల్లా కేంద్రం దేశభక్తి భావంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, నిజాంపేట మాజీ జెడ్పిటిసి పంజా విజయ్,బీజేవైఎం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నాయని ప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కాశీనాథ్ పాల్గొన్నారు.అలాగే మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, కార్యదర్శి అశోక్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, బట్ల జనార్దన్, మల్లిక, హర్ ఘర్ తిరంగా కోకన్వీనర్స్ రాజేశ్వరి, సాయి సన్నీ, మెదక్ కౌన్సిలర్లు అఖిల, భారత్, రాజమణి, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిపిఐ జన చైతన్య ప్రచార యాత్ర ముగింపు సభ




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఆగస్టు 6 నుండి ప్రారంభమైన సిపిఐ జన చైతన్య ప్రచార యాత్ర ముగింపు శుక్రవారం ఉదయం 10 గంటలకు సిపిఐ ఆఫీస్ నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తహసిల్దార్ ఆఫీస్ సెంటర్లో సభ ఏర్పాటు చేశామని ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ జనచైతన్య ధర్నన్న,మిలిటరీ,సింగు నరసయ్య,ఫైర్ స్టేషన్,కన్నన్న,దాసరి నాగభూషణరావు,రెడ్డి బజార్ కాలనీలలో విస్తృతంగా ప్రచార యాత్ర నిర్వహించడం జరిగింది.ఈ యాత్రలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయం అయిపోయిందన్నారు.బిజెపి కి దేశంలో మనుగడ కష్టమే అన్నారు.మోడీ గోడ్ కో ఇంటికి వెళ్లడం తథ్యం అన్నారు.ముగింపు ప్రచార సభ స్థానిక సిపిఐ ఆఫీస్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం తహసిల్దార్ ఆఫీస్ సెంటర్లో సభ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్,రేషపల్లి నవీన్,చింతకుంట్ల వెంకన్న,మామిండ్ల సాంబలక్ష్మి,వీరవెల్లి రవి,నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలని ఆర్డీవోకు వినతి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం రెవిన్యూ, అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణం చేస్తున్న డంపింగ్ యార్డ్ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ గ్రామ గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసరాల ప్రాంతాల నుండి సేకరించిన చెత్తని ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి, నిల్వ ఉంచుట కొరకు చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం రెవిన్యూ, అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 326లో స్మశాన వాటిక ప్రక్కన స్థలాన్ని కేటాయించాలని పేర్కొన్నారు. లింగోజిగూడెం రెవిన్యూ 326 సర్వే నెంబరులో సగభాగమైన కట్ట స్థలం (కామిశెట్టి పెంటయ్య బావి నుండి బిస్కెట్ల కంపెనీ వెనుక భాగం ) వరకు ఈ స్థలం జనావాసాలకు దగ్గరగా ఉందని పేర్కొన్నారు. కావున డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా కంపెనీ యార్డును ఇతర ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. జనావాసాలకు, స్కూళ్లకు, కనీసం 2కిలోమీటర్ల దూరంలో డంపింగ్ యార్డ్ ను తరలించాలని విన్నవించారు. అనంతరం ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ వీరాబాయి, ఎంపీడీవో శ్రీలతలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల అండాలు శెట్టయ్య గౌడ్, బొమ్మని శ్రావణి స్వామి గౌడ్, పర్నే శ్రీధర్ రెడ్డి, భీమగోని మల్లేశం గౌడ్, గంగాపురం పాండు గౌడ్, పంచాయతీ కార్యదర్శి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఉదయం 9.30గంటలకు నిర్వహించే వేడుకలకు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించి, జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విద్యార్థులు, యువతతో పాటు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.

## నా సూచనలు పట్టించుకోలేదు.. అందుకే పార్టీ మారా హర్భజన్ సింగ్

ఆమ్ ఆద్మీ పార్టీలో తన మాటకు విలువ లేకపోవడంతోనే భాజపాలో చేరినట్లు మాజీ క్రికెటర్, రాజ్యసభ సభ్యుడు హర్భజన్ సింగ్ తెలిపారు. క్రీడల అభివృద్ధి కోసం పనిచేయాలనే ఉద్దేశంతోనే ఆప్‌లో చేరానని.. తన సూచనలు పార్టీ పెద్దలు పట్టించుకోకపోవడంతో బయటకు రావాల్సి వచ్చిందని ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో హర్భజన్‌తోపాటు మరో ఆరుగురు ఆప్ ఎంపీలు భాజపాలో చేరిన విషయం తెలిసిందే. ''రాజ్యసభలో ఆప్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు పంజాబ్ సీఎం భగవంత్ మాన్ నన్ను పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సమయంలో క్రీడలకు సంబంధించిన అంశాలను మాత్రమే ప్రస్తావిస్తానని ఆయనతో చెప్పాను. రాజకీయాల గురించి మాట్లాడనని స్పష్టం చేశా. పంజాబ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించేందుకు అవకాశం రావడంతోనే ఆప్‌లో చేరా. కానీ నా ఆలోచనలను ఎవరూ పట్టించుకోలేదు. కనీసం ఒక్క సూచననైనా అమలు చేసి ఉంటే పార్టీని వీడేవాడిని కాదు'' అని హర్భజన్ చెప్పారు. పార్టీని వీడిన తర్వాత ఆప్ తనను విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. తన ఇంటి వద్ద నిరసనలు చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేయడంపై స్పందిస్తూ.. ''నేను ఎవరిని మోసం చేశాను? దేశ ప్రజలు నన్ను క్రికెట్ కారణంగా ప్రేమించారు. పంజాబ్ కోసం మీరు ఏం చేశారో చెప్పాలి.

## సీతక్కను మంత్రి పదవి నుంచి తొలగించాలి

*** ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: లంబాడీల వ్యతిరేకి అయిన మంత్రి సీతక్కను పదవి నుంచి తొలగించి, కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రమేష్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక సభ పేరుతో కొత్తగూడెం ప్రకాశం మైదానంలో జరిగిన సభలో మంత్రి సీతక్క లంబాడీలను అణగదొక్కాలని విషం కక్కారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ నిరుద్యోగి, మైపతి అరుణ్ కుమార్, చెంచు రామకృష్ణ లాంటి గిరిజన తెగల ద్రోహులు రాజకీయ పార్టీలకు అమ్ముడుపోయి లంబాడీల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, హథీరాం బావాజీనీ ఎంతో చరిత్ర కలిగిన లంబాడి జాతిని, సంస్కృతి, పండుగలను అవమాన పరుస్తూ లంబాడీల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడుతున్నారన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్టీలైన లంబాడీలను విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య మంగిలాల్ నాయక్, జిల్లా కార్యదర్శి నరేష్ నాయక్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు సక్రు నాయక్, గుగులోత్ రమేష్ నాయక్, గుగులోతు శ్రీను నాయక్, నగేష్ నాయక్, తిరుపతి నాయక్, బాబులాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలతో అన్ని చెరువులు నింపాలి

*** సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్**



ప్రజా స్ఫూర్తి, పాలేరు : తిరుమలాయపాలెం మండలంలో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డిమాండ్ చేశారు. ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి గోదావరి జలాలను మండలంలోని అన్ని చెరువులకు మళ్లించి నింపాలని కోరారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో సాగునీటిపై ఆధారపడిన రైతులు పంటల పరిస్థితిపై ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోతే పంటలకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని, రైతులకు సాగునీరు అందించడంతో పాటు అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు నింపడం ద్వారా భూగర్భ జలాలను పెంచి రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని అన్నారు.అలాగే రైతులకు యూరియా అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో యూరియా యాప్ విధానాన్ని తక్షణమే ఎత్తివేసి, రైతులకు అవసరమైనంత యూరియాను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడే పరిస్థితిని నివారించాలని అన్నారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి, పంటలను కాపాడేందుకు అవసరమైన సాగునీరు, ఎరువులు అందించాలని గొర్రెపాటి రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గొర్రెపాటి వీరస్వామి, ప్రగతిశీల యువజన సంగం జిల్లా నాయకులు ఎస్కె షబ్బీర్,వీరబాబు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా, కంబాలపల్లి గ్రామంలో ప్రముఖ సురేందర్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. గురువారం గ్రామంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని గ్రామ పెద్దలు చీరిక ఉపేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని, సురేందర్ కంటి దవాఖాన వారు కంబాలపల్లిలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గ్రామస్తులు,వృద్ధులు తమ కంటి చూపు సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేయించుకుని, వైద్యుల నుంచి తగిన సలహాలు, సూచనలు పొందారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అభిలాష్, వైద్య సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దవాఖాన యాజమాన్యం, నిర్వాహకులు కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజాస్ఫూర్తి : రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూ సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చిట్యాల మండలం చల్లగరిగ రెవెన్యూ గ్రామ పరిధిలోని గ్రామాలు, తిరుమలాపూర్ పరిధిలోని గ్రామాలు, చిట్యాల హెడ్‌క్వార్టర్ రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన గ్రామసభలు గురువారం చల్లగరిగ, తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల అవరణలో, చిట్యాల రైతు వేదికలో నిర్వహించారు. ఈ గ్రామసభలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ భూ సర్వే ద్వారా రైతుల భూముల సరిహద్దులతో పాటు గ్రామ సరిహద్దులను స్పష్టంగా గుర్తించనున్నట్లు తెలిపారు. పట్టా భూములు, ప్రభుత్వ రెవెన్యూ భూములు, అటవీ భూములను శాస్త్రీయంగా కొలిచి హద్దులు నిర్ణయిస్తామని చెప్పారు. భూ వివరాలను స్పష్టంగా నమోదు చేసి అర్హత కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్ ద్వారా రైతులకు రైతుబంధు, రైతుబీమా, పంట రుణాలు పొందడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, ఇతర సామగ్రి కొనుగోలు, పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు సౌకర్యం కలుగుతుందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పరం సహకరించి సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఏ.డీ. సర్వే అధికారి, ఎంపీడీవో, తహసీల్దార్, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఒక విద్యార్థి.. ఒక మొక్క.. భవిష్యత్తు మనదే



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:మనం నాటే మొక్క.. భవిష్యత్తు మనదే'' అనే సందేశంతో ఒక విద్యార్థి.. ఒక మొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సెయింట్ అంద్రూస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా నైనిక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణతోపాటు స్వచ్ఛమైన గాలి, వాతావరణ సమతుల్యత, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించే అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థులు మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవ సభలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి మాణిక్యాల వినయ్




ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : ఏఐఎస్ఎఫ్ 90 వార్షిక ఉత్సవాలు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో బారాబంకి లో జరిగిన ఉత్సవాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ పాల్గొన్నారు . ముందుగా భారీ ప్రదర్శన నిర్వహించారు . ఆతర్వాత అతిథులు పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అతిథులు జాతీయ కార్యదర్శి అమర్చిత్ కవర్ , మాజీ కార్యదర్శి విశ్వజిత్ కుమార్ , ప్రధాన కార్యదర్శి దినేష్ తిరంగరాజు , జాతీయ అధ్యక్షుడు విరాజ్ ఏఐటియుసి జాతీయ కార్యదర్శి అమర్జిత్ కౌర్ ప్రసంగించారు . అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి నుంచి మాణిక్యాల వినయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న విద్యా వ్యతిరేక విధానాలు ప్రభుత్వం విద్యార్థుల పట్ల చూపిస్తున్న వైఖరిని అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యార్థుల మనసుల్లో మతతత్వ విభేదాలు నింపుతుంది అని, రాష్ట్రంలో విద్యార్థుల కోసం చేస్తున్న పోరాటాలను గురించి క్లుప్తంగా వివరించారు . అతిథులు వినయ్ ప్రసంగానికి ముగ్ధులై అతనిని అభినందించారు .

## పిల్లలమర్రిలో రూ.36 లక్షల డబుల్ లైన్ బ్రిడ్జి రోడ్డు ప్రారంభం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పిల్లలమర్రి అభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ కోడి నాగరాజు 11వ వార్డు పిల్లలమర్రి ప్రజల కోసం రూ.36 లక్షల వ్యయంతో వొ ఎమ్ నిధుల ద్వారా నిర్మించనున్న డబుల్ లైన్ బ్రిడ్జ్ రోడ్డును ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ప్రారంభించారు. అదేవిధంగా రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, ఎడ్ల గంగాభవాని, ఎలిమినేటి అభినయ్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, చందా సైదులు, రాపర్తి శ్రీనివాస్,వెంకట్ లాల్, కొండ వెంకన్న, చింత సైదులు, చిలుక ఆనంద్, లంజపెల్లి సురేష్, చేరుకుపల్లి సంజీవ, కృష్ణయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల

**: ఎమ్మెల్యే కడియం**

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని రఘునాథపల్లి మండలం అశ్వరావు పల్లి రిజర్వాయర్ నుంచి పంట కాలు వలకు గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సాగునీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రై తుల పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. దేవాదుల ఎత్తి పోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు అందుబా టులో ఉన్న ప్రతి నీటి చుక్కను పొదు పుగా వినియోగించుకోవాలని సూచిం చారు. వాతావరణ పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని ఆరుతడి, తక్కువ నీటి తో సాగయ్యే పంటలను ఎంచుకోవాల ని రైతులను కోరారు.

# డిపిఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తాం

*** ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు మంజూరు కానున్నాయని, పనుల అంచనాల ప్రకారమే కేంద్ర గ్రాంట్లు, రాష్ట్ర వాటా , బ్యాంకుల రుణాల ద్వారా నిధుల సమీకరణ జరుగుతుందని , ఇందులో భాగమైన 26 మున్సిపాలిటీల్లో కొత్తగూడెం కార్పొరేషన్‌కు రూ.600 కోట్ల రుణం అడిగామని , అభివృద్ధి పనుల నిధులపై కాకుండా కేవలం 'వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక టెండర్'కు సంబంధించి కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని మండిపడ్డారు. రూ.600 కోట్ల అంచనా పనులకు 1.6 శాతం చొప్పున డిపిఆర్ టెండర్ ఒప్పందం కుదిరితే, అందులో ఏకంగా రూ.9.60 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ఇతర పట్టణాలు, మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానంలో టెండర్లు జారీ అయినప్పుడు లేని అవినీతి కేవలం కొత్తగూడెంలోనే ఎలా జరుగుతుందని, అక్కడ కూడా అవినీతి జరిగినట్లేనా అని నిలదీశారు. అసలు నిధులే విడుదల కాకుండా డిపిఆర్ ఫీజులో కోట్ల రూపాయల అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలన్నారు. కొందరు పనిగట్టుకొని ప్రజల్లో అపోహలు సృష్టించారని, ప్రజల్లో ఉన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేయడానికి ఆఫ్‌లైన్ డిపిఆర్ విధానాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశాలు ఇచ్చామని స్పష్టం చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయకులు ఎండి యూసుఫ్, మునిగడప వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, గడ్డం శాంతిప్రియ, గడ్డం వెంకటేశ్వరరావు, నామా కీర్తి, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, ధనలక్ష్మి, దుర్గయ్య, కళావతి, శ్యామల, మంద నాగమణి, మద్దాల హరిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జైలు ఖైదీలకు విద్యా వెలుగు.. ఎన్ఐఓఎస్ ద్వారా 78 మందికి ఎస్ఎస్సీ



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : ఖైదీలలో విద్యాభివృద్ధి, స్వీయాభివృద్ధి, పునరావాసాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమం మంచి ఫలితాలను సాధించింది. ఎన్ఐఓఎస్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా 108 మంది ఖైదీలు ఎస్ఎస్సీ విద్యలో చేరగా, వారిలో 78 మంది విజయవంతంగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించారు. చర్లపల్లి సెంట్రల్ ప్రిజన్‌కు చెందిన 56 మంది, నిజామాబాద్ సెంట్రల్ ప్రిజన్‌కు చెందిన 15 మంది, హైదరాబాద్ మహిళా ప్రత్యేక జైలుకు చెందిన 7 మంది ఎస్ఎస్సీ లో ఉత్తీర్ణులయ్యారు. ఏడాది పాటు రెగ్యులర్ తరగతులు, మాక్ టెస్టులు, ప్రీబోర్డ్ పరీక్షలతో ఖైదీలను పరీక్షలకు సిద్ధం చేశారు. విజయం సాధించిన ఖైదీలకు తెలంగాణ జైళ్ల శాఖ డీజీ డా. సౌమ్య మిశ్రా ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. ఖైదీలు ప్రదర్శించిన పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని ఆమె ప్రశంసించారు. ఎస్ఎస్సీ లో ఉత్తీర్ణత సాధించిన 78 మందికి డైరెక్టర్ జనరల్ రిమిషన్‌ను ప్రత్యేక ప్రోత్సాహకంగా ప్రకటించారు. ఎస్ఎస్సీ అనంతరం ఎన్ఐఓఎస్ ద్వారా 10+2 విద్యను కొనసాగించడంతో పాటు, చర్లపల్లి జైలులోని ఐటీఐ లో సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే అవకాశం కల్పిస్తున్నారు. 10+2 పూర్తిచేసిన అనంతరం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ద్వారా డిగ్రీ విద్యను కొనసాగించే అవకాశం కూడా ఉంది.ఇదిలా ఉండగా మరో 47 మంది ఖైదీలు తాజాగా ఎస్ఎస్సీ లో నమోదు కావడం జైళ్లలో విద్యపై ఖైదీలకు పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తోంది. విద్య ద్వారా ఖైదీలలో సానుకూల మార్పు తీసుకురావడంతో పాటు, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు కల్పించి సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చేయడమే లక్ష్యమని జైళ్ల శాఖ అధికారులు తెలిపారు.

## జనాభా లెక్కలతోనే సరైన అభివృద్ధి

*** జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: జనగణన 2027 సన్నాహకాల్లో భాగంగా జిల్లా జనాభా లెక్కల హ్యాండ్ బుక్ అత్యంత ప్రామాణికమైనదని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తాహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులతో జిల్లా జనాభా లెక్కల హ్యాండ్ బుక్ తయారీపై గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..ప్రణాళికాబద్ధమైన భవిష్యత్తు అభివృద్ధికి జనాభా లెక్కలు దోహదం చేస్తాయన్నారు. గ్రామాలు, పట్టణాల్లోని ప్రతి రంగం సమగ్ర సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన 2027 సన్నాహకాల్లో మున్సిపల్, విద్య, వైద్య ఆరోగ్య, హౌసింగ్, ఆర్ అండ్ బీ వంటి వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.గ్రామాలు , పట్టణాల వారీగా జనాభా వివరాలు నమోదు చేయడం.మౌలిక వసతులు, విద్య, వైద్యం పౌర సౌకర్యాల సమాచారం సేకరించడం.డిజిటల్ యాప్‌లు లేదా వెబ్ పోర్టల్స్ ద్వారా ఖచ్చితమైన డేటాను క్రోడీకరించడం. రెవెన్యూ గ్రామాల స్థాయిలో అధికారుల ద్వారా పర్యవేక్షణ జరపడం. చేయాలన్నారు. ఈ గూగుల్ మీట్ సమావేశం లో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, ఆర్డీవోలు, రమాదేవి, రామకృష్ణ, బవయ్య, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై వుండాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై వుండాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు పిల్లలమర్రిలో నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగకు హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల పండుగను పురస్కరించుకుని భక్తులకు, వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కోడి నాగరాజు యాదవ్, చింతమళ్ల రమేష్, కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, ఎడ్ల గంగాభవాని, ఎలిమినేటి అభినయ్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి,నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, చందా సైదులు, రాపర్తి శ్రీనివాస్, వెంకట్ లాల్, కొండ వెంకన్న, నాయకులు చింత సైదులు, చిలుక ఆనంద్, లంజపెల్లి సురేష్, చేరుకుపల్లి సంజీవ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామికి డీసీపి ప్రత్యేక పూజలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రం లోని ఉమామహేశ్వర స్వామి ఆలయం లో డీసీపీ రాజా మహేంద్ర నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి డీసీపీకి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సాగర్ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువులను కుంటలను నింపాలి

*** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులలో ఒక నాగార్జునసాగర్ తప్ప మిగతా ప్రాజెక్టులన్నీ నిండి సాగుకు నీటిని విడుదల చేస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకుని సాగర్ ఆయకట్టు పరిధిలోని చెరువులను కుంటలను నింపాలనే సోయి లేకపోవడం బాధాకరం అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగర్ ఆయకట్టు లోని చెరువులను, కుంటలను నింపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తాసిల్దార్ శ్రవంతి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు పరిధి లో భూగర్భ జలాలు ఎన్నడూ లేనంత విధంగా పడిపోయినాయని, ఆయకట్టు పరిధిలో రైతులు చాలా మంది చెరువులు కుంటలు బావులు బోర్ల కింద సాగు చేసుకున్నారని,భూగర్భ జలాలు తగ్గిపోయినందున వేసిన పంటలు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని,త్రాగు నీటికి కూడా ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున, శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకొని చెరువులను,కుంటలను నింపితే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే చెరువు కుంటలను నింపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర పాలకులకు దీటుగా తెలంగాణ రైతుల హక్కులను కాపాడాలని వారి బాగోగులు చూడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి,చెవ్వ ఎంకన్న, తిరగమల్ల కిరణ్,పోకల ఆంజనేయులు,కుందూరు వెంకటరెడ్డి, జొన్నలగడ్డ తిరపయ్య, షేక్ సుభాని,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ




జనగామ, ప్రజాస్ఫూర్తి : బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ పార్క్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం గర్వకారణమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకుని దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోందని, భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని కాసం వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ జెండాలకు అతీతంగా జాతీయ జెండా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడా రమేష్, రాష్ట్ర నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి, సాగర్ రెడ్డి, ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎల్లబోయిన హరీష్, పట్టణ అధ్యక్షులు అనిల్ తో పాటు పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూలూరుపాడు టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

*** సాగర్ ఆయకట్టు పంటలకు మరోసారి నీటిని విడుదల చేయాలి**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలు, ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

*** రూ.45 కోట్లతో 532 ఎకరాల భూసేకరణను త్వరగా పూర్తి చేయాలి**

మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ వరకు నీటిని తరలించేందుకు అవసరమైన 532 ఎకరాల భూసేకరణ ప్రక్రియను రూ.45 కోట్లతో చేపట్టినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల పరిధిలో ఈ భూసేకరణ పూర్తయితే ఆయా ప్రాంతాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.

*** సంబంధిత పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల**

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల భూములన్ని సస్యశ్యామలం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. పైప్‌లైన్ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి, నిధులు విడుదల చేసి పనులను చేపడితే భూసేకరణ వ్యయం తగ్గడంతో పాటు రైతులు తమ భూములను కోల్పోవాల్సిన అవసరం ఉండదని మంత్రి తుమ్మల వివరించారు.

*** జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం చేయండి**

జూలూరుపాడు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పాలేరు జలాశయానికి నీటిని అందించాలని మంత్రి తుమ్మల కోరారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా, లంకసాగర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. .మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెండు మూడు రోజుల్లో సాగర్ ఆయకట్టు పంటలకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్, టన్నెల్ తదితర పనులను వేగవంతం చేసి, రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తుమ్మల తెలిపారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే విధించిన తెలంగాణ హైకోర్టు

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ఈ పథకాలకు చట్టబద్ధత లేదని పిటిషన్ దాఖలు చేసిన విజయ్ గోపాల్ అనే న్యాయవాది విచారణ చేపట్టి కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు ఇచ్చిన గడువులోపు కౌంటర్ దాఖలు చేయని ప్రభుత్వం దీంతో ఈ పథకాలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా

## టీ2 క్వార్టర్స్ సమస్యలపై వినతి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజాస్ఫూర్తి : భూపాలపల్లి మున్సిపాలిటీలోని సింగరేణి టి 2 క్వార్టర్స్ లో కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, భద్రతా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకట రమణారెడ్డి సింగరేణి అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి డైరెక్టర్‌కు ఆయనతోపాటు టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.టీ 2 క్వార్టర్స్‌లో నెలకొన్న తాగునీటి సమస్య, మెట్ల నిర్మాణం, యూజీడి వ్యవస్థ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అటవీ శాఖ అనుమతులను త్వరగా పూర్తి చేసి నిలిచిపోయిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సింగరేణి డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ టీ2 క్వార్టర్స్‌లోని సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాగర్‌రెడ్డి, భూపాలపల్లి టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమయ్య, జాయింట్ సెక్రెటరీ రత్నం అవినాష్, బ్రాంచ్ సెక్రెటరీ భాసనపల్లి కుమారస్వామి, చెల్పూర్ గ్రామపంచాయతీ 10వ వార్డు సభ్యుడు, సెంట్రల్ కమిటీ సభ్యుడు కొండి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో సామాజిక చైతన్య నాటకోత్సవాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : సామాజిక చైతన్యం, సమానత్వం, మానవతా విలువలు, మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో మూడు రోజుల సామాజిక చైతన్య నాటకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆగస్టు 14 నుంచి 16 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటలకు భూపాలపల్లి కృష్ణకాలనీలోని సీఈఆర్ క్లబ్ మినీ ఫంక్షన్ హాల్‌లో నాటక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. ఆగస్టు 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం, ఆశయాలు, లక్ష్యాలను ప్రతిబింబించే 'శరణం శరణం గచ్ఛామి' నాటకాన్ని ప్రదర్శించనున్నారు. ఆగస్టు 15న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల జీవిత పోరాటం, సామాజిక సంస్కరణలు, సమానత్వ సందేశాన్ని తెలియజేసే 'సత్యశోధన' నాటకాన్ని ప్రదర్శిస్తారు. ఆగస్టు 16న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనా ప్రస్థానం, బౌద్ధ తత్వం వైపు ఆయన ప్రయాణాన్ని ప్రతిబింబించే 'బుద్ధునితో నా ప్రయాణం' నాటకాన్ని ప్రదర్శించనున్నారు. మూడు రోజుల నాటకోత్సవాల ద్వారా మహనీయుల జీవితాలు, సామాజిక ఉద్యమాలు, సమాజ అభ్యున్నతికి వారు చేసిన కృషిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు సామాజిక సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, మానవతా విలువలపై చైతన్యం కల్పించడమే ప్రధాన ఉద్దేశమని జీఎం తెలిపారు. ఈ నాటకోత్సవాలకు కార్మికులు, ఉద్యోగులు, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు, సేవా సమితుల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతి



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం వలిగొండ తహసిల్దార్ దశరథ కువినతి పత్రం సమర్పించారు. పిఆర్సి ప్రకటించి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు డి ఏ లను మంజూరు చేయాలని, పాఠశాలల మూసివేత ఆలోచనను విరమించుకోవాలని ఆ వినతిపత్రంలోడిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యూఎస్ పిసి నాయకులు ఎన్. వెంకటేశ్వర్లు,ఎ.కృష్ణమూర్తి, బి. లింగయ్య, కె. ప్రభాకర్, ఎస్.కె. జిలాని,పీ. నాగేందర్, టి. బిక్షపతి, ఎస్. లింగయ్య,కె. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి

* **రంగారెడ్డినగర్ డివిజన్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ**

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇన్‌చార్జ్ నందనం దివాకర్ , బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు జే.కే. శేఖర్ యాదవ్ లు అన్నారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ ఒబిసి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రంగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీనగర్లోని ఠాగూర్స్ హై స్కూల్, విద్యాంజలి హై స్కూల్, లిటిల్ ఫ్లవర్



పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలను చేత పట్టి గాంధీనగర్, నందానగర్, మారుతినగర్ మీదుగా గాంధీనగర్ రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగా భారత దేశానికి 1947 లో స్వాతంత్ర్యం లభించిందన్నారు. ఆ మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మాణికంఠ , ఆర్థిక్ యాదవ్ , మహిళా నాయకురాలు ఆశా, నాయకులు శ్యామ్, నర్సింహా, సంజీవ్, నారాయణ గౌడ్, మురళీకృష్ణ, బొట్టు శ్రీను, గజానంద్, అనిల్, దుర్గ, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న పార్థసారధి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలం రాయిని గూడెం రెవెన్యూ పరిధిలో గల మంగాపురం గ్రామం లో ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ పార్థసారధి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరుతడి పంటల గురించి రైతులకి వివరణ ఇచ్చారు రైతులు అంతర్గత పంటలు వేసుకోవాలి ప్రభుత్వానికి రైతులు సపోర్ట్ చేయాలనే ఆలోచనతో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామంజి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంగాపురం కార్యదర్శి సుమిత్ర మంగాపురం సర్పంచ్ బత్తి నీ అంజయ్య శంబయ వెంకటేశ్వర్లు సత్యం సమబావన సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డిని కలిసిన దేవయ్య చారి

* **పెన్షన్ల మంజూరుకు విజ్ఞప్తి**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ని 28వ వార్డు కాంగ్రెస్ నాయకుడు అక్కినేపల్లి దేవయ్య చారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల దేవయ్య చారి సీపీఐకి రాజీనామా చేసి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా దేవయ్య చారి మాట్లాడుతూ 28వ వార్డులోని ఒంటరి మహిళలు, వితంతు మహిళలు, వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని తుంబూరి దయాకర్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు. వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు దేవయ్య చారి తెలిపారు.

# వలిగొండ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డి




వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వలిగొండ ఎస్సైగా గురువారం శ్రీకాంత్ రెడ్డి పదవి బాధ్యతలనుచేపట్టారు ఇప్పటివరకు వలిగొండలో పని చేసిన యుగంధర్ గౌడ్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలను తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ఊపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు అదేవిధంగా అక్రమ ఇసుక ఇసుక రవాణా పై మరింత కఠినంగా వ్యవహరిస్తామని అక్రమ ఇసుక ఎవరు తరలించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఉద్యోగుల సమస్యలపై పిఆర్ టియు నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలి

* **జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కే. ప్రసాద్**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : పీఆర్టియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీచర్స్ సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఉదయం ఏడున్నర గంటలకు విద్యానగర్ కాలనీ బైపాస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు జరిగే 2కె రన్ పాదయాత్రను విజయవంతం చేయాలని పిఆర్టియు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే .ప్రసాద్ ఉద్యోగస్తులను కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని , పెండింగ్ బిల్లులు , రిటైర్మెంట్ బకాయిలను విడుదల చేయాలని , , ఆశ్రమ , సింగరేణి , కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని , 398 రూపాయల వేతనంతో పని చేసిన ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్ ఇవ్వాలని , ఉద్యోగుల పలు సమస్యను పరిష్కరించాలని కోరుతూ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలుపుతూ పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు .

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- **విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ**
- **ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం మండల పరిషత్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఏపీఎం యాదయ్యతో కలిసి ఏకరూప దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఏకరూప దుస్తులతో పాటు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఉదయం విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు సైతం సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పకీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సామిడి సంధ్య, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, జంగం వెంకటమ్మ, సిసి మామిళ్ళ నర్సింహ్మా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గూడురు సునీత, వివోఏ సంతోష, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు నా మిల్లు అప్పగించేందుకు సిద్ధం

* **వట్టే జానయ్య యాదవ్**

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: మహిళా సంఘాలకు రైస్ మిల్లులను అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నానని, అవసరమైతే తన వజ్రా రైస్ మిల్లును కూడా మహిళా సంఘాలకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నానని వజ్రా రైస్ మిల్ నిర్వాహకులు వట్టే జానయ్య యాదవ్ ప్రకటించారు. సూర్యాపేటలోని వజ్రా రైస్ మిల్లు ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వజ్ర రైస్ మిల్ ప్రారంభమైనప్పటి నుంచి సీఎంఆర్‌కు సంబంధించి ప్రభుత్వం నుంచి ఒక్కసారి కూడా నోటీసు తీసుకునే పరిస్థితి రాకుండానే చెల్లింపులు పూర్తి చేస్తూ వచ్చామని జానయ్య తెలిపారు. అయినప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లోనైన అధికారులు తమ మిల్లును లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారని ఆరోపించారు. ఒక క్వింటా ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే వాస్తవ పరిస్థితుల్లో వచ్చే బియ్యం, ప్రభుత్వం నిర్దేశిస్తున్న రికవరీ మధ్య వ్యత్యాసం ఉంటుందని ఆయన వాదించారు. ఒక క్వింటా ధాన్యానికి 67 కిలోల బియ్యం ఇవ్వాలనే నిబంధన



కారణంగా మిల్లర్లపై షార్ట్‌ఫాల్ భారం పడుతోందన్నారు. ధాన్యం నాణ్యత, తేమ శాతం, మిల్లింగ్ పరిస్థితులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా మొత్తం బాధ్యతను మిల్లర్లపైనే మోపడం సమంజసం కాదన్నారు. తన మిల్లుపై జరిగిన దాడులు, తన కుటుంబ సభ్యులపై నమోదు చేసిన కేసులు రాజ్యాంగ, చట్ట నిబంధనలకు విరుద్ధమని జానయ్య ఆరోపించారు. అధికారులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వ్యవహరించారని విమర్శించారు. తాను మాత్రం న్యాయవ్యవస్థపై విశ్వాసంతో హైకోర్టును ఆశ్రయించి బెయిల్ పొందానని తెలిపారు. మిల్లును తిరిగి నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చట్టబద్ధ అనుమతులు పొందిన తర్వాతే సూర్యాపేటకు వచ్చానని చెప్పారు. తాను చట్టానికి లోబడి వ్యాపారం చేస్తానని, తనపై ఏవైనా ఆరోపణలు ఉంటే వాటిని చట్టబద్ధంగానే నిరూపించాలని అన్నారు. వజ్రా రైస్ మిల్లు నిర్వహణలో ఎలాంటి అవకతవకలు, మోసాలు జరగలేదని తాను నిరూపించగలనని జానయ్య స్పష్టం చేశారు. ప్రభుత్వం, అధికారులు తమ వద్ద ఉన్న ఆధారాలతో రావాలని, తాను తన వద్ద ఉన్న రికార్డులు, లెక్కలతో వస్తానని పేర్కొన్నారు. "ఎక్కడైనా, ఎవరి సమక్షంలోనైనా బహిరంగ చర్చకు నేను సిద్ధం. వాస్తవాలు ప్రజల ముందుకు రావాలి" అని వట్టే జానయ్య యాదవ్ సవాల్ చేశారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపల్ పట్టణం 23వ వార్డు బోయవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత ఏకరూప దుస్తులను కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. బడిఈడు వయస్సు కలిగిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలలో




చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం అందించి విద్యార్థులకు వారానికి మూడు సార్లు గుడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయురాలు ఉజ్వల రెడ్డి, విద్యా వాలంటీర్లు భూషపాక మహేశ్వరి, కర్నాల హేమలత, వార్డు ఇంచార్జ్ అనిల్ నాయక్ వార్డు ప్రముఖులు బండారు రవివర్ధన్, మాటూరి బిక్షపతి గౌడ్, బర్రె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వరి వేసుకోకండి నష్టపోకండి

* **జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైతులకు విజ్ఞప్తి**

ప్రజాస్ఫూర్తి , నల్లగొండ : ఈ ఖరీఫ్ సీజన్ సమయం ముగిసినందున జిల్లాలోని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని, వరి వేస్తే నష్టపోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. వ్యవసాయ అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో ప్రతి రైతు పొలం వద్దకు వెళ్లి రైతులు వరి వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. వరి పంట వేసేందుకు పెట్టే పెట్టుబడి, నీటి లభ్యత, వర్షాలు, భూగర్భ జలాలు, కూలీల పెట్టుబడి అన్నింటిని రైతులకు వివరించి చెప్పి వరి పంట జోలికి వెళ్లకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రం శివారులో వరి సాగుకు భూములు సిద్ధం చేసుకుంటున్న రైతులు మోహన్, పరశురాం, ఖాదర్ తదితరులతో మాట్లాడారు. వరి పంటకు సాగునీటి అవకాశాలే లేవని, అలాంటప్పుడు వరి ఎందుకు వేస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. బలవంతంగా వరి సాగు చేస్తే నష్ట పోవలసి వస్తుందని రైతులతో చెప్పారు. ఆరతడి పంటలు వేసుకుంటే నష్టం లేకుండా, ఆదాయం వస్తుందని తెలియజేస్తూ

* **ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు.**



ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం వర్షాలు కురిసే అవకాశం లేదని, వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేనందున ప్రస్తుతం వరి వేసుకునేందుకు పరిస్థితులు అనుకూలంగా లేవని, అంతేకాక ప్రాజెక్టుల నుండి కూడా సాగునీరు వచ్చే అవకాశం లేదని, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుండి కూడా సాగునీరు రాదని, వర్షం లేకపోవడం, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు తగ్గిపోయిందని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి పంట వేసుకోవద్దని, అనవసరంగా ఇబ్బందులు పడవద్దని అన్నారు. తిప్పర్తి మండల కేంద్రం శివారులో చౌడు భూముల్లో రైతులు వరి పంటకు సిద్ధం చేయడాన్ని గమనించిన కలెక్టర్ చౌడు భూముల్లో మినుములు, పెసర వంటి పంటలు వేసుకోవాలని, మినుము, పెసర పంటలకు పెట్టుబడి తక్కువని, ఎకరాకు 8000 చొప్పున ఆదాయం వస్తుందని, అదే వరి పంటకు పెట్టుబడి ఎక్కువని, పొరపాటున నీళ్లు లేక, వర్షం రాక పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతు అప్పుల పాలు కావాల్సి వస్తుందని అన్నారు. చవుడు భూములలో జిప్సం వేసుకున్నట్లయితే మినుము, పెసర పంటల లాంటివి సులభంగా తీసుకోవచ్చని, అంతేకాక చౌడు నెలల్లో రేగు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కూడా వేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు ఆలోచించి ఆరుతడి పంటలు ,ఉద్యాన పంటలు వేసుకునేలా చూడాల్సిందిగా ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలోని ప్రతి రైతు ను ప్రత్యక్షంగా కలిసి పంట వివరాలను తెలుసుకొని వరి పంట సాగు చేయవద్దని, వరి పంట సాగు చేయడం వల్ల కలిగే నష్టాలను లెక్కలతో సహా వివరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. రైతులు యూరియా గురించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ అన్ని షాపులలో యూరియా దొరికే విధంగా అవకాశం కల్పించాలని, యాప్ ద్వారా యూరియా బుక్ చేయడం వల్ల వెంటనే స్టాకు అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ యూరియా ఇండెంట్ పంపాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు.వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఆలేరులో 24 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం

* **అదుపులో తీసుకున్న అనుమానాస్పద వ్యక్తిపై కేసు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఆలేరు పట్టణంలోని కాటమయ్యనగర్‌లో బుధవారం సాయంత్రం ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఓ వ్యక్తి వద్ద నుంచి 24 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణా,విక్రయాలు,వినియోగంపై నిఘా పెంచిన నేపథ్యంలో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు.ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తి కదలికలను అధికారులు గమనించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 24 గ్రాముల డ్రై గంజాయి లభించింది.దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని,సదరు వ్యక్తిపై సంబంధిత ఎక్సైజ్ చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు.గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలపై ప్రజలకు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ తనిఖీల్లో ఎస్సై నిరోషా, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుళ్లు గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, నాగేంద్రబాబు, మహేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం, వసతులు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగసాగర్ సూచించారు. గురువారం మేడిపల్లి, మహదేవ్‌పూర్, కాళేశ్వరం ఆశ్రమ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వసతులు, పాఠశాలల నిర్వహణను పరిశీలించారు. బాలికల పాఠశాలల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజనం, వసతులు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహదేవ్‌పూర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన డీటీడీఓ నాగసాగర్.. భోజన నాణ్యత, అమలు చేస్తున్న కామన్ మెనూపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మూడు పాఠశాలల్లో కామన్ మెనూ సక్రమంగా అమలవుతోందని, ఉపాధ్యాయులు రూపొందించిన లెసన్ ప్లాన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల మధ్య సమన్వయం బాగుందని, పాఠశాలల్లో సానుకూల వాతావరణం నెలకొని ఉందని పేర్కొన్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడిన సందర్భంగా ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, విద్యార్థులందరూ సంతోషంగా ఉన్నట్లు గుర్తించామని డీటీడీఓ నాగసాగర్ తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

# ఘనంగా బోనాల పండుగ



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : శ్రావణ మాసం తొలిరోజు ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా జరిగాయి. నల్గొండ నగర పరిధిలోని 28 వ డివిజన్ లో గురువారం బోనాల పండుగ నిర్వహించగా నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 28 వ డివిజన్ లోని యాదవ సంఘం నుంచి ప్రారంభమైన బోనాలు మేళా తాళాలు, డప్పు సప్పుడులు, డీజే సౌండ్ ల ఊరేగింపుగా సాగి ముత్యాలమ్మ తల్లికి బోనాలు పెట్టి సాకా పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసీ గుమ్ముల మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకన్న యాదవ్ లు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కార్యకర్త తన ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లపు వెంకటేశ్వర్లు,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు.మహబూబాబాద్ పట్టణంలోని ముత్యాలమ్మ సెంటర్ నుంచి పట్టణ పురవీధుల మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు విద్యార్థులు,పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి 100 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తి,జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో వద్దిరాజు రామచంద్రరావు, క్యాచ్యువల్ శ్యాంసుందర్ శర్మ, డా" నెహ్రూ నాయక్,చీకటి మహేష్,గడ్డం అశోక్,దారా ఇందుభారతి,దిడ్డి మహేష్,చుక్కల నరేష్,మల్లం యశ్వంత్,సురేష్ నాయక్,పద్మావతి,వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి,రవి యాదవ్, లాయర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ సాంవ్లి గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభం

* **ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్**



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని న్యూ సాంవ్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తోందన్నారు.పాఠశాలకు ప్రహరీ గోడ అవసరాన్ని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, తక్షణమే ప్రహరీ గోడను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.అలాగే న్యూ స్వాన్లి గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, గ్రామంలో వివో భవనం, గోదాం, సీసీ రోడ్లు ,డ్రైన్లు తదితర పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు,అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భైంసాలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




ప్రజాస్ఫూర్తి, భైంసా : భైంసాలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ గారు పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబట్టి ర్యాలీలో పాల్గొన్న ఆయన దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు జాతీయ జెండా ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. యువత పెద్ద సంఖ్యలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,విద్యార్థులు నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలతో నిర్వహించిన ర్యాలీ దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా సాగింది.

# నల్గొండ పట్టణ మనుమయ సంఘం నూతన ఎన్నిక



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్గొండ పట్టణ మనుమయ సంఘం నూతన కమిటీ ఎన్నికలల్లో సలివోజు సైదాచారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గురువారం నల్గొండ రవీంద్ర నగర్ లోని మనుమయ సంఘ కార్యాలయంలో జిల్లా కమిటీ నిర్వహించిన ఎన్నికల్లో పట్టణ అధ్యక్షుడిగా సలివోజు సైదాచారి, ప్రధాన కార్యదర్శిగా భైరోజు ఆంజనేయులు, కోశాధికారిగా విశ్వనాథుల నర్సింహాచారి, ఉపాధ్యక్షులుగా గడగోజు సత్యనారాయణ చారి, సహాయ కార్యదర్శిగా చొల్లేటి శంకరాచారి లు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రధాన అధికారి బహురోజు రాఘవాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు దాసోజు బ్రహ్మచారి, శ్రీరామదాసు వెంకటాచారి, జిల్లా అధ్యక్షుడు చొల్లేటి రమేష్, కపిపావాయి జంగాచారి, కాసోజు విశ్వనాథం, శంకరాచారి, బ్రహ్మచారి ల ఆధ్వర్యంలో పట్టణ ఎన్నికలు నిర్వహించారు.

# సునంద రైస్ మిల్లు లైసెన్స్ రద్దు చేసి, శాశ్వతంగా తొలగించాలి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : ఎలాంటి రూల్స్ పాటించకుండ సునంద రైస్ మిల్లు లైసెన్స్ ను వెంటనే రద్దు చేసి, ఆ ప్రాంతం నుండి శాశ్వతంగా తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. ఎంఆర్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి,. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సునంద రైస్ మిల్లు ముందు ప్రజలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గరిడేపల్లి మండల కేంద్రం, అంబేద్కర్ నగర్ లోని "సునంద రైస్ ఇండస్ట్రీస్"*అవకతవకలు జరుగుతున్నాయని, ఎలాంటి రూల్స్ పాటించడం లేదని గతంలోనే అనేకసార్లు మేము కలెక్టర్ కి,సివిల్ సప్లై ఆఫీస్ కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి మండల తహసిల్దార్ కి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి , గ్రామ పంచాయతీకి, గ్రామ సభ వేదికగా కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. మేము చెప్పినదే అక్షరాలా నిజమైంది. అటు ప్రజా ఆరోగ్యాన్ని, ప్రాణాలు పోగుడుతూనే మిల్లు ప్రభుత్వాన్ని కూడా మోసం చేసిందన్నారు. మిల్లులో 8000 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం మాయమై రూ. 22 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టిన విషయం ఇటీవల విజిలెన్స్ , సివిల్ సప్లైస్ అధికారుల దాడిలో వెలుగు చూసింది. ఈ ఘటనకు సంబంధించి మిల్లు భాగస్వాములు , అకౌంటెంట్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన పత్రికా మిత్రులకు , నిజాయితీగా విధులు నిర్వర్తించిన ప్రభుత్వ ఉద్యోగులకు గ్రామ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అనంతరం వారు ప్రధాన డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచుతూ,

1. లైసెన్స్ రద్దు: ఇంత పెద్ద మోసం చేసిన సునంద రైస్ మిల్లు లైసెన్స్ ను వెంటనే రద్దు చేసి, ఆ ప్రాంతం నుండి శాశ్వతంగా తొలగించాలి. భవిష్యత్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్ళీ అనుమతి ఇవ్వకూడదు.
2. రికవరీ: ప్రభుత్వానికి జరిగిన 22 కోట్ల నష్టాన్ని బాధ్యుల నుండి 7 రోజుల్లో రికవరీ చేయాలి.
3. ప్రజల ప్రాణాలు: నాణ్యత లేని, తప్పుడు బియ్యంతో ప్రజల ఆరోగ్యం మరియు ప్రాణాలతో చెలగాటమాడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
4. బ్లాక్ లిస్ట్: సదరు మిల్లును మరియు భాగస్వాములను ప్రభుత్వ టెండర్ల నుండి శాశ్వతంగా బ్లాక్ లిస్ట్ చేయాలి. ప్రభుత్వం ఏ కారణం చేతనైనా మళ్ళీ ఈ మిల్లుకు అనుమతి ఇస్తే, ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని ప్రభుత్వానికి ముందస్తుగా తెలియపరుస్తున్నాము.

ఈ కార్యక్రమంలో జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, MRPS గ్రామ అధ్యక్షుడు పిట్ట వెంకటేష్, ఆలంపల్లి శేఖర్, బచ్చలకూరి నాగార్జున, కొత్తపల్లి పవన్, మాతంగి రాములు, కొత్తపల్లి మైసయ్య, మాచర్ల సైదులు, పిట్ట శ్రీను,పిట్ట నాగరాజు,పిట్ట నాగార్జున,మచ్చ యల్లయ్య, నెమలి వెంకట రాములు, యూత్ సభ్యులు వట్టెకు మధు, ఆలంపల్లి రాము, కొత్తపల్లి మైసయ్య, మహిళలు మాజీ ఎంపీటీసీ నకిరేకంటి సువార్త సైదులు, మేడే కరుణమ్మ, నెమలి వెంకటలక్ష్మి, రాములమ్మ, మాతంగి మేరమ్మ, బచ్చలకూరి తిరపమ్మ, పిట్ట మరియమ్మ, నందిపాటి నూకలమ్మ, రేమిడాల సైదమ్మ, పిట్ట లక్ష్మమ్మ,మొదలైన వారు పాల్గొన్నారు

# నేటి నుంచి తీజ్ వేడుకలు: జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్

* **బంజారాల పండుగలు, సాంప్రదాయాలను కాపాడుదాం**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: బంజారాలకు ప్రత్యేకమైన తీజ్ వేడుకలను బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైనట్లు జిల్లా చైర్మన్ బానోత్ వీరు నాయక్ తెలిపారు. ఈ వేడుకలకు ప్రతి బంజారా కుటుంబ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14వ తేదీన గోధుమలు నానబెట్టే కార్యక్రమంతో వేడుకలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈనెల 15వ తేదీ నుంచి ఈనెల 23వ తేదీ రాత్రి వరకు తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు బంజారా సాంప్రదాయాల ప్రకారం వేడుకలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించడంతోపాటు నృత్యాలు, బంజారా ఆటపాటలతో అలరించనున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగే వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. బంజారా సాంప్రదాయాలను కాపాడుకునేందుకు జేఏసీ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతీ పండుగను బంజారాలందరూ ఘనంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. తీజ్ వేడుకల్లో బంజారా జాతికి చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘటిత, అసంఘటిత కార్మికులు, కుల సంఘాల ప్రతినిధులు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు గుగులోత్ కేశవ్, గుగులోత్ భద్రు, ధరావత్ కృష్ణ, భట్టు మంజుల, అజ్మీరా లైలా, జర్పుల బిక్కులాల్, బానోత్ సైదా, లావుడ్య హన్మంతు, గుగులోత్ రమేష్, గుగులోత్ వినోద్, జాటోత్ భరత్, రమేష్, ధరావత్ నర్సింహా, గుగులోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పైర్ సమ్మిట్ 3.0 వేదికగా షాద్‌నగర్ శాఖకు అరుదైన గుర్తింపు

* **వరుసగా రెండో ఏడాది ప్రతిష్ఠాత్మక పురస్కారం**




ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : షాద్‌నగర్ పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ, వారిని విద్యాపరంగా ఉన్నతంగా తీర్చిదిద్దడంలో పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషికి అభినందనలు వెల్లువెత్తాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో వైభవంగా నిర్వహించిన ఆస్పైర్ సమ్మిట్ 3.0 కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రతిభను పలువురు ప్రముఖులు ప్రశంసించారు. 2025 26 విద్యాసంవత్సరం నుండి 202627 విద్యా సంవత్సరానికి గాను హైస్కూల్, ఇటెక్నో, ఇకిడ్స్ విభాగాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థుల కొనసాగింపు సాధించి, వారి అకడమిక్ పురోగతికి నిరంతరం కృషి చేస్తున్న షాద్‌నగర్ నారాయణ పాఠశాల యాజమాన్యాన్ని నారాయణ సంస్థల డైరెక్టర్ పి. రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు. గతేడాదితో పాటు ఈ సంవత్సరం కూడా వరుసగా రెండోసారి ఆస్పైర్ సమ్మిట్‌లో షాద్‌నగర్ శాఖ ప్రశంసలు అందుకోవడం విశేషం. పాఠశాల యాజమాన్యం చేస్తున్న నిరంతర కృషికి 'ఆస్పైర్ సమ్మిట్ 3.0' వంటి పెద్ద వేదికపై గుర్తింపు లభించడం పట్ల పాఠశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. విద్యార్థులను మరింత ప్రోత్సహిస్తూ భవిష్యత్తులోనూ మెరుగైన ఫలితాల కోసం కృషి చేస్తామని, రాబోయే రోజుల్లో ఇలాంటి మరెన్నో ప్రశంసలు అందుకుంటామని పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా పేర్కొంది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటరమణారెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటరెడ్డి, హైస్కూల్ ఆర్ & డి అనిల్ కుమార్, ఇచాంప్స్ ఆర్ & డి స్వాతి, ఇకిడ్స్ ఆర్ & డి సంగీత, హై స్కూల్ కోఆర్డినేటర్ నితిన్ కుమార్ రెడ్డి, ఇచాంప్స్ కోఆర్డినేటర్ రీనా గుప్తా, ఇకిడ్స్ కోఆర్డినేటర్ మాధురి, ప్రిన్సిపల్ మాధవి, అకాడమిక్ డీన్ అనురాధ, వైస్ ప్రిన్సిపల్స్ సంధ్యారాణి, అనసూయ, ఏఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్ ల పంపిణి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ప్రాథమిక పాఠశాల కంబాలపల్లిలో గురువారం రామసహాయం శ్రీధర్ రెడ్డి చొరవతో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 80 మంది విద్యార్థిని విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షతన జరిగినది.రామ సహాయం శ్రీధర్ రెడ్డి చే విద్యార్థులకు టీషర్ట్స్ ,టై, బెల్టులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్, టై, బెల్టులు పంపిణీ చేస్తున్నారని, ఈ సంవత్సరము ప్రారంభంలో విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకములను అందించడం జరిగినది. గురువారం పాఠశాల 80 మంది విద్యార్థిని విద్యార్థులకు టీషర్ట్స్, పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలియజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేసినందుకుగాను వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ఉప సర్పంచ్ యాకయ్య మాట్లాడుతూ కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు టీ షర్టులను అందించిన స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామసయ్య శ్రీధర్ రెడ్డిని అభినందించడం జరిగినది.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు వారు చేస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరమైన అని వారి సేవా దృక్పధాన్ని వెలకట్టలేనిది అని అన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద మరియు ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థుల ఉన్నతికి ప్రతినిత్యం కృషి చేస్తుందని వారు ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా ఉన్నతమైన స్థానంలో ఉండాలని, ఎదగాలని,మా సంస్థ ఆశయం అని ఆశయానికి మా సంస్థ ఎల్లవేళలా కృషి చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా సాంస్కృతిక సారధి కొలిశెట్టి సత్యం,వినోద్, పాఠశాల బృందం ఆవునూరి రవి, రాధిక సువర్ణ, శ్రీజ, కవిత, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : భువనగిరి నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ బునాదిగాని కాలువపై చేపట్టిన కొత్త బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తికావడంతో, బీబీనగర్ మండలం మక్త అనంతారం వద్ద బునాదిగాని కాలువ నీటిని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం విడుదల చేశారు. బునాదిగాని కాలువపై బాక్స్ కల్వర్టుల నిర్మాణం పూర్తికావడంతో కాలువలో నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగి, నీటిని సాఫీగా తరలించేందుకు మార్గం సుగుమమైనందున దీంతో కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అందులో భాగంగానే సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని అన్నారు రైతులకు సాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలువల అభివృద్ధి, ఆధునీకరణ, అవసరమైన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.కాలువ ద్వారా విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు సక్రమంగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి ప్రవాహంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ నియోజకవర్గ అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, కాలువల ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి పంజాల రామాంజనేయులు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్, పీఏసీఎస్ డైరెక్టర్లు, మండల నాయకులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు,ఈఈ శైలేందర్, డీఈ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరుణావర్ణమైన ఖమ్మం పురవీధులు పలు డివిజన్లలో సిపిఐ పాదయాత్ర



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ఖమ్మం పురవీధులు గురువారం ఎరుపెక్కాయి. మోడి విధానాలను నిరసిస్తూ, రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్పోరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో సిపిఐ పాదయాత్ర నిర్వహించింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలోని బృందం రోటరీనగర్ సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమై రోటరీ నగర్, ఇందిరానగర్ ద్వారా జెడ్పి సెంటర్ కు చేరుకున్నది. జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేతృత్వంలో నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమై పాదయాత్ర కాల్వఒడ్డు, గాంధీ చౌక్, కమాన్ బజార్ పాత మున్సిపాలిటీ, శుక్రవారపు పేట మీదుగా జడ్పి సెంటర్ కు చేరుకున్నది. జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి నేతృత్వంలో అల్లీపురం క్రాస్రోడ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన సంబానీనగర్, ముస్తాఫానగర్, బోనకల్ రోడ్డు మీదుగా జడ్పి సెంటర్ కు చేరుకొని, అక్కడి నుండి మహాప్రదర్శన ప్రారంభమైంది. వందలామంది డప్పు కొలాట దళాలు ముందు నడవగా ఎర్రదండు వైరారోడ్ లో కదం తొక్కింది. పాతబస్టాండ్, మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. పాదయాత్రకు పలువురు సంఘీభావం తెలిపారు. మమత ఆసుపత్రి వద్ద డాక్టర్ బాగం కిషన్ రావు సిహెచ్ సత్యనారాయణరెడ్డి పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి సత్కరించారు. వైరా రోడ్లో డాక్టర్ గోర్కి ఆసుపత్రి సిబ్బంది ఏలూరి కృష్ణప్రసాద్ నేతృత్వంలో పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. జమ్మిబండ సమీపంలో గల పోటు ప్రసాద్ స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని జమ్ముల జితేందర్ రెడ్డి ఆవిష్కరించగా, షేక్ జానిమియా, కొండపర్తి గోవిందరావు, బిజి క్లైమెంట్, మల్లేష్, వరద నరసింహారావు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మైనర్ బాలికపై అత్యాచారం, అపహరణ కేసులో నిందితుడికి 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

* **7,000 జరిమానా.. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం.**

ప్రజాస్ఫూర్తి , నల్లగొండ. : మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి నల్గొండ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.7,000 జరిమానా విధించిందని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.2020 సంవత్సరంలో మిర్యాలగూడ II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటనకు సంబంధించి కేసు నమోదు చేశారు.ఈ కేసులో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ జాఖీర్ బాబా, వయస్సు 20 సంవత్సరాలు, నిందితుడిగా ఉన్నాడు. కేసును దర్యాప్తు చేసి నేరానికి సంబంధించిన ఆధారాలను సేకరించి, నిందితుడిపై న్యాయస్థానంలో



ఛార్జిషీట్ దాఖలు చేయగా అనంతరం కేసు విచారణలో ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది.నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 3 నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.అదేవిధంగా ఫోక్ పోక్స్ చట్టం సెక్షన్ 3 & 4 కింద 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. అత్యాచారం నేరానికి పోక్స్ చట్టం కింద విధించిన శిక్షను అమలు చేయాలని కోర్టు నిర్ణయించింది.అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు కానున్నాయి. దీంతో 5 సంవత్సరాలు, చట్టం కింద 20 సంవత్సరాలు విధించబడినప్పటికీ, కోర్టు ఆదేశాల ప్రకారం శిక్షలు ఏకకాలంలో అమలు అవుతాయి. మొత్తం జరిమానా రూ.7,000 అదేవిధంగా బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం అందజేయాలని కోర్టు ఆదేశించింది.ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించిన అప్పటి మిర్యాలగూడ II(T) పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న డి. శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కేసును న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదించిన వేముల రంజిత్ కుమార్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,జె.సోమ నర్సయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కోర్టు డ్యూటీ విధుల్లో సమన్వయంతో పనిచేసిన డి.సి.ఆర్.బి సీఐ శ్రీను నాయక్,సిడిఓ బుర్రి అఖిల్,డి.రాగ్యా నాయక్,లైజన్ అధికారులు పి.నరేందర్,ఎన్. మల్లికార్జున్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.ఈ సందర్భంగా జిల ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వ్యక్తులపై నల్గొండ జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా దర్యాప్తు మరియు ప్రాసిక్యూషన్ ప్రక్రియలను సమర్థవంతంగా కొనసాగిస్తామని తెలిపారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ , రియంబర్స్ వెంటనే విడుదల చేయాలి

* **ఎస్ఎఫ్ఐ డిమాండ్**




ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్ విడుదల చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద. నాగక్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్ తక్షణమే విడుదల చేయాలని, ఫీజులు రాకపోవడంతో ఉన్నత చదువులు చదువుకోవడం కోసం ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి విడుదల చేయాలని లేనియెడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు . అనంతరం జెసి కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్, మాదాసు అఖిల్, జిల్లా కమిటీ సభ్యులు కేస సందీప్, బొల్లి తేజ , సాయి సంతోష్, ముదిగొండ ప్రశాంత్ , తరుణ్ , పృథ్వీ , నాయకులు సాయి కిరణ్ , వీరభద్రం , భాను చరణ్ , ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు .

# ఆరు గ్యారెంటీల అమలు ఊసేది

* **ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : శాసనమండలి ప్రభుత్వ హామీల కమిటీ ప్రారంభ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు పాల్గొని ప్రజాపక్షాన పలు కీలక అంశాలను ప్రస్తావించారు.ఈ సమావేశంలో ఆయన లేవనెత్తిన ప్రధానాంశాలు కౌన్సిల్‌ను ప్రస్తుతమున్న అద్భుతమైన భవనంలోకి మార్చి సభ్యుల గౌరవాన్ని పెంచిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.చాలాకాలం తర్వాత కమిటీల ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు.హామీల పరిధిపై స్పష్టత ఏది?: కమిటీ పరిధిలోకి వచ్చే "హామీలు" అంటే సభలో మంత్రులు దాటవేస్తూ చెప్పే అంశాలేనా? లేక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాన హామీలు (ఉదా: మహిళలకు రూ.2500 పథకం) కూడా వస్తాయా? అనే దానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజా పక్షాన పోరాటం పార్టీలకు అతీతంగా కమిటీ ప్రజల పక్షాన నిలబడాలని, మేనిఫెస్టో హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసే అధికారం కమిటీకి ఉండాలని ఆకాంక్షించారు. విధివిధానాలు ప్రకటించాలి కమిటీ అధికారాలు,అధికారులను రప్పించి వివరణ కోరే వెసులుబాటు తదితర అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్పష్టత ఇవ్వాలని కోరారు. క్రమం తప్పకుండా సమావేశాలతో పాటు స్టడీ టూర్లు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండా ప్రకాష్, కమిటీ చైర్మన్ కేతావత్ శంకర్,అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గేట్ 2027 షెడ్యూల్‌లో కీలక మార్పు.. రిజిస్ట్రేషన్లు ఎప్పట్నుంచంటే?



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరిరోజున ఎగువ సభలో గందరగోళం నెలకొంది. ఉత్తరాఖండ్ ర్యాలీలో భాగంగా తన ప్రసంగం తర్వాత వేదిక వద్ద శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టారంటూ రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై వెంటనే కేంద్రమంత్రి జేపీ నడ్డా స్పందించారు. అదొక దురదృష్టకర ఘటన అని, అటువంటి కార్యక్రమాలను భాజపా ఏమాత్రం సమర్థించబోదని స్పష్టం చేశారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన బహిరంగ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. రెండురోజుల తర్వాత ఒక గ్రూప్ అక్కడ శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో గురువారం రాజ్యసభ కార్యకలాపాలు ప్రారంభం కాగానే.. ఖర్గే ఈ విషయాన్ని లేవనెత్తారు. ''నేను పాల్గొన్న ర్యాలీలో లక్షల మంది హాజరయ్యారు. నేను ఏ వర్గాన్ని గానీ, మతాన్ని గానీ ప్రస్తావించలేదు. ప్రజల సమస్యల గురించి మాత్రమే మాట్లాడాను. కానీ ప్రసంగం తర్వాత కొందరు అడిగారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పరిస్థితా..? ఇది భాజపా కార్యకర్తల పనే'' అని తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఖర్గేకు మద్దతుగా కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు చేశారు. రాజ్యసభ ఛైర్మన్ కలుగజేసుకొని వారికి సర్దిచెప్పారు. ఈ ప్రపంచంలో అంటరానితనానికి మించిన పాపం లేదన్నారు. ఇందులో రెండో అభిప్రాయానికి తావులేదని, వారిని పట్టుకోవాలని ఛైర్మన్ సూచించారు. అయితే, భాజపా కార్యకర్తల పనంటూ ఖర్గే చేసిన ఆరోపణలను జేపీ నడ్డా ఖండించారు. ఆ వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ''భాజపా చేసిందని పదేపదే చెప్పొద్దు. మా పార్టీ అలాంటి వాటిని ప్రోత్సహించదు. ఆ ఘటనపై దర్యాప్తు జరిపిస్తాం'' అని హామీ ఇచ్చారు.

# అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై దాడి

శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు, పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పై దాడి జరిగింది. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న గురుద్వారా సమీపంలో ఓ వ్యక్తి ఆయనపై పదునైన ఆయుధంతో దాడి చేశాడు. దీంతో బాదల్ కుడి చేతికి గాయమైంది. వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దాడి జరిగిన సమయంలో బాదల్ సతీమణి, అకాలీదళ్ ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ సైతం ఆయన వెంటే ఉన్నారు. ఈ ఘటనలో బాదల్ భద్రతా సిబ్బంది కూడా గాయపడినట్లు సమాచారం. 2024 డిసెంబర్‌లోనూ బాదల్‌పై ఓసారి హత్యాయత్నం జరిగింది. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం వెలుపల ఓ వ్యక్తి ఆయనపై కాల్పులు జరిపారు. అయితే, బుల్లెట్ గురితప్పడంతో ఈ ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. దుండగుడిని పోలీసులు అక్కడికక్కడే అరెస్టు చేశారు. పంజాబ్ మాజీ సీఎం ప్రకాశ్‌సింగ్ బాదల్ తనయుడే సుఖ్‌బీర్ సింగ్ బాదల్. 2009 నుంచి 2017 వరకు రెండు పర్యాయాలు పంజాబ్ ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. సుఖ్‌బీర్‌పై దాడి విషయం తెలుసుకున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్..నాందేడ్ ఎస్పీతో మాట్లాడారు.

# నాణ్యమైన పట్టుపురుగుల పెంపకానికి మల్బరీ ఆకులు అవసరం




హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : మల్బరీ తోటల్లో సిఫార్సు చేసిన పురుగుమందులు , సస్యరక్షణ చర్యలను సూచించిన విధంగా, జాగ్రత్తగా వినియోగించాలని చిత్తూరు జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ డి. వాణి రైతులకు సూచించారు. ఎంఆర్ఎంఏ 2.0 కార్యక్రమంలో భాగంగా "నాణ్యమైన కోకూన్ల ఉత్పత్తికి నాణ్యమైన మల్బరీ ఆకుల ప్రాముఖ్యత" అనే అంశంపై మందెంద్రంలో పట్టుపురుగుల పెంపకందారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర పట్టు బోర్డు, ఆర్‌ఈసీ, పలమనేరు శాస్త్రవేత్తబి డా. తంగ రోజా కె. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ డి.వాణితో పాటు ఇతర రాష్ట్ర పట్టు పరిశ్రమ అధికారులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన ,పోషక విలువలు కలిగిన మల్బరీ ఆకులు ఆరోగ్యకరమైన పట్టుపురుగుల పెరుగుదలకు, అధిక కోకూన్ల దిగుబడి , నాణ్యతకు ఎంతో ముఖ్యమని రైతులకు వివరించారు. శాస్త్రీయ మల్బరీ సాగు పద్ధతులు, సరైన మొక్కల మధ్య దూరం, సమతుల్య ఎరువుల వినియోగం, సమర్థవంతమైన నీటి యాజమాన్యం, సకాలంలో అంతర కృషి చర్యలు, సమగ్ర సస్యరక్షణ , తెగుళ్లు, వ్యాధుల నియంత్రణపై అవగాహన కల్పించారు. పట్టుపురుగుల పెంపక గదుల్లో వ్యాధుల నివారణకు సిఫార్సు చేసిన క్రిమిసంహారకాలు/ శుద్ధీకరణ మందులను ఉపయోగించడం, పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాధాన్యతను వివరించారు. పట్టుపురుగుల వివిధ దశలకు అనుగుణంగా నాణ్యమైన మల్బరీ ఆకులను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన పట్టుపురుగుల పెంపకం, అధిక కోకూన్ల ఉత్పత్తి, మెరుగైన నాణ్యత , అధిక ఉత్పాదకత సాధించవచ్చని రైతులకు సూచించారు.

# సమగ్ర భూ సర్వేతో భూ యాజమన్య సమస్యలకు శాశ్విత పరిష్కారం

* **రెవెన్యూ బృందాలతో సర్వే రైతులంతా సహకరించాలన్న తహసీల్దార్**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: సమగ్ర భూ సర్వేతో భూ యాజమన్య సమస్యలకు శాశ్విత పరిష్కారం లభించనుందని కూసుమంచి తహసీల్దార్ డీ సైదులు తెలిపారు. గురువారం భగత్ వీడు గ్రామంలో భూ సమగ్ర సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సరిహద్దు, యాజమాన్య సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రంలో ప్రతి భూమిని ఆధునిక టెక్నాలజీ, రోవర్స్ సహాయంతో రీ సర్వే చేసి భూ ఆధార్ తో కూడిన యాజమాన్య హక్కులను కల్పించుటకు నిర్ణయించారన్నారు. అందులో భాగంగానే గురువారం భగత్ వీడు రెవెన్యూ గ్రామంలో పది సర్వే, రెవెన్యూ బృందాలతో రీ సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని భూ యజమానులందరూ వినియోగించుకొని, భూ సర్వే కు తమ వద్ద ఉన్న భూమికి సంబంధించిన ఆధారాలతో సమాచారం ఇచ్చిన సమయానికి ప్రదేశంపై హాజరై సర్వేకు సహకరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేయుటకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ ల్యాండ్ సర్వే రాజేందర్, తహసీల్దార్ సైదులు, సర్పంచ్ వసంత లక్ష్మి, సర్వే టీంలు రెవెన్యూ సిబ్బంది, సంబంధిత రైతులు పాల్గొన్నారు




# అత్యుత్తమ దానం అవయవ దానం

* **జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళి మోహన్**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 'ప్రపంచ అవయవ దాన దినోత్సవం' సందర్భంగా గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి షాలిని షాకెల్లి అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి,సంస్థ చైర్మన్ కె.మురళి మోహన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడు పడవోయ్' అన్న గురజాడ మాటలకు నిలువెత్తు నిదర్శనం అవయవ దానమని, ఒకరి చిన్న త్యాగం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు."బ్రెయిన్ డెడ్ (మస్తిష్క మరణం) పొందిన వ్యక్తుల కుటుంబ సభ్యులు ధైర్యంతో ముందుకు వచ్చి అవయవ దానానికి అంగీకరిస్తే, ఎంతోమంది నిరాశలో ఉన్న బాధితులకు నూతన జీవితాన్ని అందించవచ్చని తెలిపారు.అవయవ దానం పట్ల సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అపోహలను తొలగించి,ప్రతి ఒక్కరూ దీనిపై విస్తృత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 'మానవ అవయవాల మార్పిడి చట్టం, అవయవ దాన నమోదు ప్రక్రియపై న్యాయపరమైన అంశాలను వివరించారు. అననంతరం అవయవ దానం ద్వారా కాలేయ మార్పిడి జరిగినటువంటి గ్రహీత పరకాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అవయవాల కోసం ఎదురు చూసే వారికి జీవన్‌దాన్ సంస్థ వరం లాంటిదాన్నారు. హైదరాబాద్ లోని నిమ్స్ కేంద్రంగా ఇది పనిచేస్తుండగా అవయవం అవసరమైన వారు జీవన్‌దాన్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తెలియచేశారు. అనంతరం న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ "పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా సమాజానిది'అన్న కాళోజీ" మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని బ్రతికి ఉన్నంత కాలం సమాజానికి సేవ చేయడమే కాక, మరణానంతరం కూడా తన అవయవాల ద్వారా మరొకరి శరీరంలో జీవాన్ని నిలపడం కంటే పెద్ద సమాజ సేవ మరొకటి ఉండదన్నారు.ఈ సందర్భంగా అవయవ దానం, నేత్ర దానం,శరీర దానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సమ్మతి పత్రాలను పూరించి అందించిన ఉదార స్వభావులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. వారి సామాజిక బాధ్యతను,దేశభక్తిని కొనియాడుతూ వారికి 'జాతీయ జెండా'ను ప్రశంసా పూర్వకంగా అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి,అర్వపల్లి కృష్ణతేజ్,కోర్టు సిబ్బంది,సమన్వయ అధికారి,కోర్టు విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్స్,పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# పొలాల్లో నవజాత మగ శిశువు మృతదేహం లభ్యం..!

* **కూసుమంచి మండలకేంద్రంలో కలకలం రేపిన ఘటన**
* **వెల్లడిస్తామని వైద్యాధికారి సాయికుమార్ వెల్లడి**

కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: మండల కేంద్రంలోని శివాలయం పరిసరాల వద్ద స్థానిక రజక బజార్ వెనుక గల పొలంలో నెల్లూరి వెంకటేశ్వర్లు అనే రైతు గురువారం తన పొలం దున్నుతుండగా నవజాత మగ శిశువు మృతదేహం కనిపించింది. వెంటనే సదరు రైతు అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వగా కూసుమంచి ఎస్ఐ దివ్యశ్రీ, మండలవైద్యాధికారి సాయి కుమార్ తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డాక్టర్ సాయి కుమార్ మాట్లాడుతూ..ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా సమాచారం అందడంతో తాను సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి వెళ్లినట్లు వైద్యాధికారి వెల్లడించారు. పొలాల్లో శిశువు మృతదేహం కనిపించడంతో స్థానికంగా కలకలం రేగింది. ప్రాథమిక పరిశీలన ప్రకారం.. ఎవరో ఇంటి వద్దే అబార్షన్ చేయించుకుని, అనంతరం మృత గర్భస్థ శిశువును పొలాల్లో పడేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయితే శిశువు మృతికి అసలు కారణం ఏమిటి..? అబార్షన్ ఎక్కడ, ఎవరి ద్వారా జరిగింది..? మృతదేహాన్ని పొలాల్లోకి ఎవరు తీసుకొచ్చి పడేశారు..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కూడా వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఘటనాస్థలిలో పంచనామా నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు డాక్టర్ సాయికుమార్ తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతదేహం వయస్సు, మరణానికి గల కారణాలు తదితర అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని వైద్యాధికారి తెలిపారు.

# డీఎల్ఎస్ఏ అవగాహన కార్యక్రమం




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ , ఖమ్మం ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి, ఖమ్మంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మాట్లాడుతూ, అవయవదానం ద్వారా మరణానంతరం కూడా విలువైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అవయవదానం చేయదలచిన వారు నమోదు చేసుకునే విధానం, అవయవదానానికి సంబంధించిన సమ్మతి, చట్టపరమైన అంశాలు మరియు పాటించాల్సిన విధివిధానాలను వివరించారు. అవయవదానం పూర్తిగా స్వచ్ఛందంగా, చట్టబద్ధమైన ప్రక్రియలో జరగాలని, అవయవాల అక్రమ వ్యాపారాన్ని చట్టం నిషేధిస్తుందని తెలిపారు. అవయవదానంపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా అవసరమైన రోగులకు కొత్త జీవితాన్ని అందించవచ్చని, యువత కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ నరేందర్, వైద్య సిబ్బంది, శిక్షణ పొందుతున్న విద్యార్థులు, డీఎల్ఎస్ఏ ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల

**: ఎమ్మెల్యే కడియం**

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని రఘునాథపల్లి మండలం అశ్వరావు పల్లి రిజర్వాయర్ నుంచి పంట కాలు వలకు గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సాగునీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. దేవాదుల ఎత్తి పోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని ఆరుతడి, తక్కువ నీటి తో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులను కోరారు.

# డిజిటల్ అరెస్ట్‌లో రూ.10కోట్ల చోరీ.. 5వేల ఖాతాలకు బదిలీ

**: ఇన్‌ఫ్లూయెన్సర్ అరెస్ట్**

ఒక వృద్ధుడిని డిజిటల్ అరెస్టు చేసి రూ.10 కోట్లు చోరీ చేసిన కేసులో ఇన్‌ఫ్లూయెన్సర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడి అన్ని ఖాతాలు, ఇతర ఆర్థిక వనరులను ఫ్రీజ్ చేయడంతో కోర్టు ముందు లొంగిపోయాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది జనవరిలో జరిగిన సైబర్ నేరంలో మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్‌కు చెందిన ఇన్‌ఫ్లూయెన్సర్ రోహన్ జాదవ్ పేరు వినిపించింది.

## 'రాకా'లో గిరిజన రాణిగా ?



అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. పురాణ, వేద, వర్తమాన కాలాల్ని అనుసంధానిస్తూ సాగే కథాంశమిదని, పునర్జన్మ, ప్రతీకారం అంశాలు ప్రధానంగా ఉంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో దీపికా పదుకోన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే కథారీత్యా మరో ఇద్దరు నాయికలకు చోటుందని చెబుతున్నారు. బాలీవుడ్ నుంచి వెలువడుతున్న వార్తల్ని బట్టి ఈ సినిమాలో జాన్వీకపూర్, రష్మిక మందన్న కీలక పాత్రల్లో కనిపించబోతున్నారని తెలిసింది. వారి పాత్రల తీరుతెన్నుల గురించి కూడా బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలొస్తున్నాయి. జాన్వీకపూర్ గిరిజన రాణి పాత్రలో కనిపిస్తుందని, 'రాకా' కథా ప్రపంచంలో ఆమె పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని చెబుతున్నారు. ఇక రష్మిక మందన్న పురాణకాలం నాటి రక్షకురాలి పాత్రలో కనిపిస్తుందని సమాచారం. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనా? వీటిలో ఏమైనా వాస్తవం ఉందా? అనే విషయాల్లో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సిందే అంటున్నారు. 'రాకా' షూటింగ్ ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్నది. వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకానుంది.



## ఎన్టీఆర్ భుజానికి శస్త్రచికిత్స సక్సెస్ ..

### తాను క్షేమంగా ఉన్నానంటూ జూనియర్ పోస్ట్

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు గుడ్ న్యూస్. ఆయన భుజానికి నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైంది. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో బుధవారం ఎన్టీఆర్‌కు ఆర్థోస్కోపిక్ సర్జరీ నిర్వహించినట్లు ఆసుపత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ ద్వారా వెల్లడించాయి. ప్రత్యేక వైద్య నిపుణుల బృందం ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపింది. సర్జరీ అనంతరం ఎన్టీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. అయితే భుజం పూర్తిగా కోలుకోవడానికి సుమారు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించినట్లు సమాచారం. ఈ సమయంలో తారక్ పూర్తిగా విశ్రాంతి తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనల మేరకు రిహాబిలిటేషన్, ఫిజియోథెరపీ వంటి ప్రక్రియలను కొనసాగించాల్సి ఉంటుంది. ఇక సర్జరీ అనంతరం జూనియర్ ఎన్టీఆర్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా తన ఆరోగ్య పరిస్థితిపై అభిమానులకు అప్‌డేట్ ఇచ్చారు. తాను క్షేమంగా ఉన్నానని, అభిమానులు చూపిస్తున్న ప్రేమ, ప్రార్థనలు తనకు ఎంతో బలాన్ని ఇస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ తన పోస్ట్‌లో.. "మీరందరూ చూపించిన ప్రేమ, అందించిన ప్రార్థనలకు నా మనసు నిండిపోయింది. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. నేను క్షేమంగా ఉన్నాను" అంటూ అభిమానులకు భరోసా ఇచ్చారు. అలాగే తనకు చికిత్స అందించిన కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తనకు వైద్యం అందించిన అద్భుతమైన వైద్య బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, అభిమానులు అందిస్తున్న మద్దతు తనకు ఎంతో బలాన్ని ఇస్తోందని ఎన్టీఆర్ పేర్కొన్నారు. తన ఆరోగ్యం గురించి అభిమానులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఈ పోస్ట్ ద్వారా తాను బాగానే ఉన్నానని స్పష్టం చేశారు. చివర్లో "త్వరలోనే కలుద్దాం" అంటూ అభిమానులకు హామీ ఇవ్వడంతో ఆయన అభిమానుల్లో ఆనందం నెలకొంది. సర్జరీ విజయవంతంగా పూర్తైందన్న వార్తతో పాటు ఎన్టీఆర్ స్వయంగా హెల్త్ అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉండనున్నారు. భుజానికి సంబంధించిన గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఆయన తదుపరి సినిమా షూటింగ్ షెడ్యూల్స్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

## ఏ ఆడకూతురులో అయినా నా కూతురిని చూసుకుంటా!



రవితేజ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'ఇరుముడి'. తండ్రీకూతుళ్ల అనుబంధం ప్రధానంగా సాగే కథ ఇది. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించింది. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. తండ్రీకూతుళ్ల నేపథ్యంలో ట్రైలర్ ఆసాంతం భావోద్వేగభరితంగా సాగింది. ఊరిలో జరిగిన కొన్ని సంఘటనలు ఓ తండ్రి జీవితాన్ని ఎలా ప్రభావితం చేశాయి? కూతురితో పాటు ఊరిలోని ఆడపిల్లల రక్షణ కోసం ఆ తండ్రి ఎలాంటి నిర్ణయాల్ని తీసుకున్నాడనే అంశాలతో ట్రైలర్ ఎమోషనల్‌గా సాగింది. 'నాకో బలహీనత ఉంది. ఏ ఆడకూతుర్లో అయినా నా కూతురిని చూసుకోవడం..దాని జోలికి రాకు' అనే డైలాగ్ కథ తాలూకు భావోద్వేగాల తీవ్రతకు అద్దం పట్టింది. అయ్యప్ప దీక్ష నేపథ్యం కథకు కొత్తదనాన్ని తీసుకొచ్చింది.ప్రియాభవానీశంకర్, సాయికుమార్, బేబీ నక్షత్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: శివ నిర్వాణ.

## ఇండియన్ బాక్సాఫీస్ వద్ద 'స్పైడర్ మ్యాన్' విధ్వంసం.. 12 రోజుల్లోనే రూ. 500 కోట్ల కలెక్షన్స్!




హాలీవుడ్ సూపర్ హీరో ఫ్రాంచైజీ 'స్పైడర్ మ్యాన్' సిరీస్ నుంచి వచ్చిన తాజా చిత్రం 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' (Spider Man: Brand New Day) ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త వసూళ్లతో దూసుకుపోతోంది. టామ్ హాలండ్, జెండాయా జంటగా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగానే కాకుండా, మన దేశంలోనూ ఊహించని రీతిలో వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 12,000 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం, ఇండియన్ బాక్సాఫీస్ వద్ద కూడా అదే జోరును ప్రదర్శిస్తోంది. తాజాగా ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, ఇంగ్లీష్ భాషల్లో కలిపి భారతీయ మార్కెట్‌లో రూ. 500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. దీంతో మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ (MCU) సినిమాలకు భారతదేశంలో ఉన్న క్రేజ్ మరోసారి నిరూపితమైంది. వీకెండ్‌లోనే కాకుండా వీక్‌డేస్‌లో కూడా థియేటర్లు హౌస్‌ఫుల్ బోర్డులతో కళకళలాడుతున్నాయి. రెండో వారంలోనూ వసూళ్ల జోరు ఏమాత్రం తగ్గకపోగా, మొత్తం గ్రాస్ కలెక్షన్లు త్వరలోనే రూ. 520 కోట్లకు చేరుకుంటాయని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. త్వరలో కొన్ని కొత్త చిత్రాలు విడుదల కానున్నప్పటికీ, వాటిని తట్టుకుని ఈ సినిమా ఫుల్ రన్‌లో సులభంగా రూ. 600 కోట్ల గ్రాస్ మరియు రూ. 500 కోట్ల నెట్ వసూళ్లను సాధిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇప్పటివరకు భారతదేశంలో ఈ సినిమాను దాదాపు 1.7 కోట్ల మంది ప్రేక్షకులు వీక్షించారు. త్వరలోనే ఈ సంఖ్య 2 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గతంలో మన దేశంలో హాలీవుడ్ నుంచి కేవలం 'టైటానిక్', 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' చిత్రాలను మాత్రమే 2 కోట్ల మందికి పైగా థియేటర్లలో చూశారు. ఇప్పుడు 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ దే' కూడా ఆ అరుదైన రికార్డుకు చేరువలో దూసుకుపోతోంది. ఈ విజయంతో ట్రేడ్ పండితులు దీన్ని 'ఆల్ టైమ్ బ్లాక్‌బస్టర్'గా ప్రకటించారు.



## అతడంటే పిచ్చి ఇష్టం..

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరోయిన్ రితికా నాయక్. 2022లో అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ముఖ్యంగా ఆమెకు బ్రేక్ ఇచ్చిన సినిమా మిరాయ్. ఈ సినిమా తర్వాత బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. ఇటీవలే వరుణ్ తేజ్ నటించిన కొరియన్ కనకరాజు చిత్రంలో నటించింది. డైరెక్టర్ మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్ట్ 7న థియేటర్లలో విడుదల కాగా.. మంచి రెస్పాన్స్ వస్తుంది. ప్రస్తుతం ఈ మూవీ సక్సెస్ ఎంజాయ్ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన లైఫ్, కెరీర్ గురించి వెల్లడించింది. అలాగే తనకు ఇష్టమైన హీరో ఎవరనే విషయాన్ని సైతం ప్రస్తావించింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్ని రితికాను సదరు యాంకర్ ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. మీ మొబైల్ వాల్ పేపర్ ఎవరి ఫోటో ఉందని అడగ్గా.. రితికా స్పందిస్తూ..తన ఫోన్ చూపించింది. అందులో దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ మ్యూజిక్ బ్యాండ్ బీటీఎస్ గ్రూప్ ఫోటో ఉంది. బీటీఎస్ లో మీ ఫేవరెట్ ఎవరు అని అడగ్గా.. వెంటనే సుగా అంటూ చేప్పేసింది. తన ఫేవరెట్ బీటీఎస్ సభ్యుడు సుగా అని అన్నారు. అతడిని కలిసి అవకాశం వస్తే.. తాను ఏం మాట్లాడలేనని.. జస్ట్ అతడిని చూస్తూ ఉండిపోతా అని అన్నారు. సుగాకు తాను పెద్ద అభిమానిని అని.. హాయ్ ఐ యామ్ ఎ బిగ్ ఫ్యాన్ ఆఫ్ యూ అని మాత్రమే చెబుతానని అన్నారు. బీటీఎస్ వరల్డ్ టూర్ గురించి సైతం రితికా ప్రస్తావించారు. బీటీఎస్ భారత్ రాలేకపోవడం తనను చాలా బాధపెట్టిందని.. కానీ ఏదోక రోజు తప్పకుండా వస్తుందని నమ్ముతున్నట్లు తెలిపారు. మన దేశంలో బీటీఎస్ బ్యాండ్‌కు భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.